ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మంచిర్యాల జిల్లా వార్తలు
5
మంగళవారం 15 జూలై 2025



వరుణుడి అలక.. కదలని అరక

- వర్షాభావంతో వెనుకబడ్డ సాగు పనులు
- జిల్లాలో సగటున 44 శాతం లోటు వర్షపాతం
- వెలవెల బోతున్న జలాశయాలు
- ప్రారంభం కాని వరినాట్లు
- ఆందోళనలో అన్నదాతలు

7లో


నీరు లేని జోగాపూర్ మత్తడివాగు ప్రాజెక్టు

వరుణుడు అలకబూనాడు. వానాకాలం ప్రారంభమై నెల రోజులు దాటినా ఇంకా సాధారణ వర్షపాతం కూడా నమోదు కాకపోవడం అన్నదాతలకు ఆందోళన కలిగిస్తోంది. అడపాదడపా పడుతున్న నాలుగు చినుకులే తప్ప సాగుకు కావాల్సిన వర్షం మాత్రం పడటం లేదు. జూలై రెండో వారం వచ్చినా ఇంకా వరినాట్లు కూడా వేయని పరిస్థితి నెలకొంది. చెరువుల్లో నీరు లేక వెలవెలబోతున్నాయి. అప్పుడప్పుడు మబ్బులు రావడం..ఆశ చూపించి కనుమరుగవడం ఇదీ పరిస్థితి.

గుండా మల్లేశ్ సేవలు చిరస్మరణీయం


గుండా మల్లేశ్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న సీపీఐ నాయకులు

బెల్లంపల్లి, జూలై 14 (ఆంధ్రజ్యోతి): స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే గుండా మల్లేశ్ సేవలు చిరస్మరణీయమని సీపీఐ నాయకులు అన్నారు. సోమవారం పట్టణంలో సీపీఐ పట్టణ కార్యదర్శి రాజ మౌళి అధ్యక్షతన దివంగత కామ్రేడ్ గుండా మల్లేశ్ 79వ జయంతిని నాయకులు ఘనంగా నిర్వహించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ గుండా మల్లేశ్ నిరుపేదల గొంతుకగా ఎన్నో సేవలు అందించారన్నారు. మారుమూల గ్రామం నిరుపేద కుటుంబంలో పుట్టి నాలుగు సార్లు శాసనసభ సభ్యుడిగా ఎన్నికయ్యారన్నారు. శాసనసభల్లో ప్రజా సమస్యలపై గళం విప్పి ఎన్నో సమస్యల పరిష్కారానికి కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. ఎమ్మెల్యేగా గుండా మల్లేశ్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాడన్నారు. అనంతరం పట్టణంలోని గుండా మల్లేశ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీని యర్ నాయకులు చిప్ప నర్సయ్య, రాష్ట్ర సమితి సభ్యులు పూర్ణిమ, నాయకులు తిలక్, లక్ష్మీనారాయణ, చంద్రమాణిక్యం, రాజమౌళి, పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలో విచారణ

కోటపల్లి, జూలై 14 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో సోమవారం జిల్లా నేషనల్ హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్ మహిళ విభాగం అధ్యక్షురాలు బనావత్ సరోజ ఆధ్వర్యంలో సభ్యులు విచారణ చేపట్టారు. ఇటీవల ఈ పాఠశాల హెచ్‌ఎం అశోక్ ప్రవర్తించిన తీరుపై విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అధిష్టానం ఆదేశాల మేరకు జిల్లా హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో వివరాలు తెలుసుకున్నట్లు సరోజ పేర్కొన్నారు. దీనిపై విచారణ చేసి తగిన న్యాయం జరిగేలా చూస్తామన్నారు. సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్ సునీల్, సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

కళాకారులను ఆదుకోవాలి

మందమర్రిటౌన్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): వాయిద్య కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని మందమర్రి వాయిద్య కళాకారుల సంఘం జిల్లా కన్వీనర్ తాజుద్దీన్ బాబా, పట్టణాధ్యక్షుడు రసూల్‌పేర్కొన్నారు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల చరిత్ర ఉన్న వాయిద్య కళాకారులకు నేటి ఆధునిక యుగంలో ఉపాధి లేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మంచి గిరాకీలు ఉండేవని, ఇప్పుడు డీజేలు వచ్చి తమ ఉపాధిని దెబ్బతీశాయన్నారు. తమ సమస్యలను ప్రభుత్వానికి తెలిపేందుకు ఈ నెల 16న హన్మకొండ జిల్లా కేంద్రంలో రాష్ట్ర సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. 50 ఏళ్లు నిండిన వారికి పెన్షన్ ఇవ్వాలని, సబ్సిడీ రుణాలు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్లు కేటయించాలన్నారు. అనంతరం సదస్సు పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు షరీఫ్, సుకుర్, వినోద్, సలామ్ పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమానికి ప్రధాని కృషి

మంచిర్యాల కలెక్టరేట్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): దేశంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి ప్రధాని మోదీ కృషి చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర నాయకులు రఘునాథ్‌వె రబెల్లి పేర్కొన్నారు. సోమవారం మంచిర్యాలలోని శివాజీ గ్రౌండ్‌లో మార్నింగ్ వాకర్స్‌ను కలిసి మోదీ 11 ఏళ్లలో చేసిన అభివృద్ధిని వివరించారు. ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ నాయకత్వంతో దేశం ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు సాధించిందన్నారు. ప్రధాని మోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్ని వర్గాలకు మేలు చేస్తున్నాయన్నారు. అనంతరం మోదీ చేసిన అభివృద్ధిపై ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పురుషోత్తం జాజు, వెంకటకృష్ణ, హరికృష్ణ, రాకేష్, రాంచందర్, కుమారస్వామి, రమేష్, చిరంజీవి, అశోక్, సంతోష్ పాల్గొన్నారు.

హరిహర క్షేత్రంలో గోరింటాకు వేడుకలు

మంచిర్యాలక్రైం, జూలై14 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల పట్టణం హైటెక్ సిటీ హరిహర క్షేత్రంలో గోరింటాకు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని మహిళలు పెద్ద సంఖ్యలో గోరింటాకు వేడుకల్లో పాల్గొన్నారు. మహిళ సంఘం సభ్యులు శారదా తదితరులు పాల్గొన్నారు.

ఇండస్ట్రియల్ హబ్‌తో
ఉద్యోగావకాశాలు



- 276 ఎకరాల్లో ఐటీ పార్క్ ఏర్పాటు
- సుమారు 2వేల మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి
- త్వరలో ప్రారంభం కానున్న పనులు

మంచిర్యాల, జూలై 14 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వేంపల్లిలో ఏర్పాటు కానున్న ఇండస్ట్రియల్ కారిడార్‌తో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. వేంపల్లి, పోచం పాడ్ శివారులోగల సుమారు 276 ఎకరాల స్థలంలో ఇండస్ట్రియల్ హబ్, ఐటీ పార్కు ఏర్పాటు కోసం ఇప్పటికే భూ సేకరణ పూర్తికాగా, నిర్మాణ పనులకు ఈ నెల 13న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, పలువురు మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు శంకుస్థాపన చేశారు. జిల్లాలో ఇప్పటి వరకు ఎక్కడా ఐటీ హబ్ లేక పోగా మంచిర్యాల నియోజకవర్గంలోనే దానికి అంకురార్పణ జరగడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుతో అర్హతగల ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు మెరుగు పడనుండగా, ఇతరులకు కూడా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

వ్యాపారులతో ముఖాముఖి...

ఇండస్ట్రియల్ హబ్, ఐటీ పార్కులో పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి పెట్టుబడి దారులు, వ్యాపారులను ఆహ్వానించే క్రమంలో జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు, కలెక్టర్ కుమార్ దీపక్‌ల నేతృత్వంలో పరిశ్రమలశాఖ రాష్ట్ర స్థాయి అధికారులు పలుమార్లు ప్రత్యేక ముఖాముఖి సమావేశాలు ఏర్పాటు చేశారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన విద్యుత్, నీటి సౌకర్యం, రహదారుల ఏర్పాటు, తదితర సౌక ర్యాలు కల్పించనున్నట్లు హామీ ఇచ్చారు. కాగా స్థానికంగా ఖనిజ, బొగ్గు వనరులతో పాటు రైల్వే మార్గం అందుబాటులో ఉండటంతో వ్యాపారులకు సౌలభ్యంగా ఉండనుంది. ఈ సందర్భంగా వ్యాపారులను ప్రోత్రహించేందుకు అధికారులు అవసరమైన కార్యాచరణ చేపట్టారు. ఇదిలా ఉండగా ఇండస్ట్రియల్ హబ్, ఐటీ పార్కు ఏర్పాటు చేస్తుండగా, ఈ ప్రాంతం ఊహించని విధంగా అభివృద్ధి చెందడంతో పాటు ఇక్కడి భూముల ధరలు సైతం ఆకాశాన్నంటే అవకాశాలున్నాయి. తద్వారా స్థానిక ప్రజలకు మేలు చేకూరనుంది.

276 ఎకరాల్లో ఐటీ పార్క్ ఏర్పాటు..

వేంపల్లి గ్రామ శివారులో ఉన్న సర్వే నంబర్‌లు 154, 155, 159తో పాటు సమీపంలోని మొత్తం 276 ఎకరాల ప్రభుత్వ, అసైన్డ్ స్థలాలను ఇండస్ట్రియల్ హబ్ కోసం ఎంపిక చేయగా, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ మల్సూర్, టీజీఐఐసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తితోపాటు జిల్లా స్థాయి అధికారులు పరిశీలించి సంసిద్ధత తెలి పారు. గతంలో కొంత కాలం ఆ భూముల్లో కొంత భాగం మంచిర్యాల మున్సిపాలిటీ డంపింగ్ యార్డు కోసం వినియోగించారు. అయితే డంప్‌యార్డు ఏర్పాటు చేసి, మున్సిపల్ చెత్త వేయడం వల్ల అది కుళ్లి దుర్గంధం వ్యాపించే అవకాశం ఉన్నందున గ్రామస్తులు అభ్యంతరం తెలిపారు. స్థలం చుట్టూ ప్రహరీ లేకపోవడం మూలంగా వర్షాకాలంలో కుళ్లిన పదార్థాలు సమీపంలోని చెరువుల్లోకి చేరే ప్రమాదం ఉన్నందున డంపింగ్ యార్డును నిలిపివేయాలని కోరుతూ 2016లో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో మున్సిపల్ అధికారులు సదరు స్థలంలో చెత్త డంప్‌ను నిలిపివేశారు. ప్రస్తుతం అవే భూముల్లో ఐటీ పార్కుకు అం కురార్పణ జరుగగా, పరిశ్రమలు స్థాపించేం దుకు ముందుకు వచ్చే వ్యాపారులకు స్థలం అప్పగించడమే మిగిలి ఉంది.

పేదలకు కేటాయించిన ప్రభుత్వం..

సదరు స్థలం గతంలో కొందరు భూమి లేని నిరుపేదలకు సాగు నిమిత్తం ప్రభుత్వం అసైన్ చేసింది. కొంతకాలం పాటు భూమిని సాగు చేసిన లబ్ధిదారులు అనంతరం వదిలివేయడంతో బీడు భూమిగా మారింది. ప్రభుత్వం నుంచి భూములు పొందిన లబ్ధిదారుల పేరిట అసైన్‌మెంట్ చట్టం ప్రకారం ప్రభుత్వం సాగు హక్కులు కల్పించింది. 1977లో అమల్లోకి వచ్చిన అసైన్‌మెంట్ చట్టం ప్రకారం...

(మిగతా 7లో)



ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు


దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల కలెక్టరేట్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కోటపల్లి మండలంలోని సర్వాయిపేట గ్రామానికి చెందిన రైతులు తమ భూసమస్యలను పరిష్కరించాలని దరఖాస్తు అందజేశారు. తమకు రైతు భీమా,రైతు బంధు రావడం లేదని, విచారణ చేసి న్యాయం చేయాలని కోరారు. మందమర్రి మండలం చిర్రకుంట గ్రామానికి చెందిన ప్రమీల తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని దరఖాస్తు అందజేసింది. అలాగే జైపూర్, మంచిర్యాల, మందమర్రి, క్యాతనపల్లి, కన్నెపల్లి ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ప్రజావాణిలో 39 దరఖాస్తులు వచ్చాయని, దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఆర్డీవోలు శ్రీనివాసరావు, హరికృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

వన మహోత్సవంలో మొక్కలు నాటి సంరక్షించాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వినోద్

భీమిని, జూలై 14 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ పాటు పడాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. వన మహోత్సవంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలో ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. వాతావరణం సమతుల్యంగా ఉండాలంటే సరైన సమయంలో వర్షాలు పడాలి అలా జరగాలంటే ప్రతీ ఒక్కరూ మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు.

అనంతరం మండల కేంద్రానికి బస్‌ను జెండా ఊపి ప్రారంభించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాదం లక్ష్మీనారాయణ గతంలో మండల కేంద్రానికి బస్సును ప్రా రంభించండి అని విద్యార్థులు, ప్రయాణికులు ఇబ్బందుల గురించి విజ్ఞప్తి చేయడంతో ఎమ్మెల్యే మంచిర్యాల డిపో అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలను కల్పించాలని, ప్రయాణికులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఆర్టీసీ బస్సులను నడపాలన్నారు. జగ్గయ్యపేట గ్రామంలో దేవాదాయ శాఖ రూపాయలు 28 లక్షలతో, గ్రామస్థులు సేకరించిన 7 లక్షలతో నిర్మించిన శివకేశవ దేవాలయాన్ని ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. బెల్లంపల్లి నియోజకవర్గాన్ని అందరి నాయకుల సహాయ సహకారాలతో అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో కిషన్, ఎంపీడీవో గంగమోహన్, మర్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాధవరపు నర్సింగరావు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ సంగర్సు రవీందర్‌రావు, యువజన సంఘం ఉపాధ్యక్షుడు ఏల్పుల రోహిత్ పాల్గొన్నారు.

కళలతోనే ప్రజా చైతన్యం

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి


అంతడుపుల నాగరాజును సన్మానిస్తున్న విద్యార్థులు, కళాకారులు

మందమర్రిటౌన్, జూలై 14 (ఆంధ్రజ్యోతి) : కళాకారుల ఆట, పాటతోనే ప్రజా చైతన్యం సాధ్యమని ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు కళాకారులు కృషి చేయాలని రాష్ట్ర పర్యాటక సంస్కృతిక శాఖ సలహా మండలి సభ్యుడు అంతడుపుల నాగరాజు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని మంజునాథ గార్డెన్స్‌లో జిల్లా పరిషత్ ఒర్రెగడ్డ పాఠశాల 1990-91 పూర్వ విద్యార్థులు, కళాకారుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సన్మానానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రభుత్వం తనపై పెట్టిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని, తాను ఈ స్థాయికి చేరుకోవడానికి నటరాజు కళానిలయం, మిత్రుల సహకారం ఉందన్నారు.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఎంతో మంది కళాకారులు, రచయితలు ఉన్నారని , వీరందరు తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సాధన కోసం పోరాటాలు మర్చిపోలేనివన్నారు. తెలంగాణకు జరుగుతున్న అన్యా యం గురించి దివంగత ప్రజాయుద్ధ నౌక గద్దర్‌తో కలిసి ధూంధాంను ఏర్పాటు చేసి పోరాటాలు చేశామన్నారు. తెలంగాణ ఉద్యమంలో కళాకారుల పాత్ర మరువలేనిదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారులను గుర్తించి పదవులు ఇవ్వడం సంతోషంగా ఉందన్నాను. తనకు ఆత్మీయ సన్మానం చేయడం మర్చిపోలేనని తెలిపారు. కాగా పదవి లభించిన అనంతరం మొదటిసారిగా మందమర్రికి వచ్చిన నాగరాజుకు కళాకారులు, మిత్రులు

పిల్లలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మంచిర్యాల డీసీపీ భాస్కర్

మంచిర్యాలక్రైం,జూలై14(ఆంధ్రజ్యోతి): చిన్న పిల్లలను పనిలో పెట్టుకుంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంచిర్యాల డీసీపీ భాస్కర్ అన్నారు. సోమవారం డీసీపీ కార్యాలయంలో ఆపరేషన్ ముస్కాన్ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచిర్యాల డివిజన్ పరిధిలో 8 మంది, జైపూర్ డివిజన్‌లో 11 మంది, బెల్లంపల్లి డివిజన్‌లో 16 మంది బాలబాలికలను బాలకార్మిక వ్యవస్థ నుంచి రక్షించి వారి తల్లిదండ్రులకు అప్పగించి కౌన్సెలింగ్ నిర్వహించామన్నారు.

మైనర్లను, చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న వారిపై మూడు కేసులు నమోదయ్యాయన్నారు. ఆపరేషన్ సభ్యులు పట్టణాల్లో సంచరిస్తూ నిరంతరం తనిఖీలు చేస్తామన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా ఇటుక బట్టీలు, హోటళ్లు, మెకానిక్ షాపులు వ్యాపార సంస్థల్లో నిబంధనల ప్రకారం పనిలో పెట్టుకోవాలన్నారు. ఈ సమావేశంలో ముస్కాన్ సభ్యులతో పాటు మంచిర్యాల ఏసీపీ ప్రకాశ్; జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా..

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ


లక్షెట్టిపేట కార్యకర్తలతో ఎంపీ వంశీకృష్ణ

లక్షెట్టిపేట, జులై 14(ఆంధ్రజ్యోతి): తనను నమ్ము కున్న ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటానని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. సోమవారం పట్టణంలోని ఐబీలో మాల మహానాడు నాయకులతో పాటు కొంతమంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను కలిసారు. మాలల అభివృద్ధికి వెన్నంటే ఉంటానని కార్యకర్తలు ఏపని ఉన్న తనను సంప్రదించాల న్నారు. మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం కావాలని పెరుగు తిరుపతి ఎంపీకి వినతి పత్రం అందజేయగా సానుకూలంగా స్పందించారు. అంతే కాకుండా మోదెలకు చెందిన దమ్మ నారా యణ స్థానిక కరీంనగర్ చౌరస్తాలో కాకా విగ్రహం ఏర్పాటు చేయాలని ఎంపీ దృష్టికి తీసుకు పోయారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన తోట మల్లేష్, మూల కిషన్ గౌడ్, మాల మహానాడు నాయకులు తొగరి రాజు, మినుముల శాంతి కుమార్, చిన్నయ్య, బీయ్య, రవి, బాస్కర్, రాజయ్య, సతీష్ పాల్గొన్నారు.

దండేపల్లి: మండలంలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన పాత్రికేయులు మొదంపురం వెంకటేష్ తండ్రి, గూడెం చెందిన హరీష్ తల్లి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎంపీ సోమవారం మృతుల ఇంటికి వెళ్లి మృతి చెందిన వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీ వెంట నాయకులు కేపీ ప్రతాప్, జగన్మోహన్‌దాస్, సదానందం, మంద రాజయ్య, సునీల్, కొండ నరేష్, మంత్రి దేవయ్య పాల్గొన్నారు.

ప్రత్యేక కాలం కేటాయించాలి

జనాభా లెక్కల్లో ఆదివాసీలకు


మాట్లాడుతున్న కోట శ్రీనివాస్

మంచిర్యాల కలెక్టరేట్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): కేంద్రం చేపట్టనున్న జనగణన, కుల గణనలో ఆదివాసీలకు ప్రత్యేక కాలం కేటాయించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోట శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసీలు అనేక ఏళ్లుగా ప్రత్యేక కాలమ్ కేటాయించాలని పోరాడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఐదవ, ఆరవ షెడ్యూల్‌లో ఆదివాసీ నమ్మకాలు, ఆచారాలు, సంప్రదాయాల రక్షణ కోసం రాజ్యాంగంలో నిర్దిష్టమైన నిబంధనలు ఉన్నాయన్నారు. ఆర్టికల్ 26 మతపరమైన వ్యవహారాలను నిర్వహించే హక్కును ఇస్తుందన్నారు. వెంటనే గణనలో ప్రత్యేక కాలం కేటాయించాలన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రోద్బలంతో రాష్ట్ర ప్రభుత్వం కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని రెండు ఫారెస్టు డివిజన్‌లలో దాదాపు 3 లక్షల 74 వేల ఎకరాలభూమిని టైగర్ రిజర్వుగా పరకటిస్తూ జీవో నెంబరు 49ని తీసుకువచ్చి దీని ద్వారా ఆదివాసీల పోడు భూముల హక్కులకు భంగం కలిగిస్తోందన్నారు. వెంటనే ఈ జీవోను రద్దు చేయాలన్నారు. ఆదివాసీ పోడు భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బాగాల రాజన్న, ఎర్మ పున్నం, నాయకులు రమేష్, మల్లే శ్వరి, మధునయ్య, రవి, అబ్దుల్లా, సు మల త, బాదిరావు, స్వప్న, రజిత పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

ఆసిఫాబాద్‌రూరల్‌, జూలై 14 (ఆంధ్రజ్యోతి): యాంటీ డ్రగ్స్‌ అవగాహన కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆసిఫాబాద్‌ పోలీసుల ఆధ్వర్యంలో మండలస్థాయి వాలీబాల్‌ టోర్నమెంట్‌ను జన్కాపూర్‌ క్రీడా మైదానంలో నిర్వహించారు. ఈ పోటీల్లో మొత్తం 14 జట్లు పాల్గొన్నాయి. ఫైనల్‌లో జరిగిన పోటీల్లో రవిచంద్ర కాలనీ జట్టు ప్రథమ స్థానంలో పహడిబండ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచాయి. విజేతలకు సీఐ రవిందర్‌ బహుమతులను, షీల్డ్‌లను అందజేశారు. డ్రగ్‌ లోగో టీ షర్ట్‌లను అందజేశారు. కార్యక్రమంలో ఎస్సైలు కొమురయ్య, సతీష్‌ పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో సంకటహర చతుర్థి

ఆసిఫాబాద్‌రూరల్‌, జూలై 14 (ఆంధ్రజ్యోతి): సంకటహర చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలోని బ్రహ్మణవాడ గణపతి దేవాలయంలో వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఒజ్జల శీరిష్‌శర్మ, శ్రీనివాస్‌శర్మల ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేకపూజలు జరిపి మంగళహారతి, మంత్రపుష్పం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు.

మాదక ద్రవ్యాలతో భవిష్యత్‌ నాశనం

జైనూర్‌, జూలై 14 (ఆంధ్రజ్యోతి): మాదక ద్రవ్యాలతో వ్యక్తిగత జీవితం, భవిష్యత్‌ నాశనం అవుతుందని జైనూర్‌ ఎస్సై రవికుమార్‌ తెలిపారు. మండలంలోని గిరిజన సంక్షేమ శాఖ రెసిడెన్షియల్‌ కాలేజీలో సోమవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడారు. యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాల వలలో పడకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యనభ్యసించి నవ సమాజ నిర్మాణానికి దోహదపడాలని కోరారు. మాదక ద్రవ్యాల వినియోగం, వాటి ప్రభావం శారీరక, మానసిక హానిపై విద్యార్థులు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రిన్సిపాల్‌ తక్షీల, ఉపాధ్యాయులు, పోలీస్‌ సిబ్బంది తదితరుల పాల్గొన్నారు.


హైదరాబాద్‌లో ధర్నా చేస్తున్న గిరిజన సంఘాలు(ఫైల్‌)

- జీవో నంబర్‌ 49కు వ్యతిరేకంగా హైదరాబాద్‌కు చేరిన ఆందోళన
- కుమరంభీం జిల్లాలో 78 బ్లాక్‌లు
- 1492.88 కిలోమీటర్ల ప్రాంతం టైగర్‌ రిజర్వ్‌గా గుర్తింపు
- గిరిజనుల ప్రతిపాదనలు లేకుండానే ఏర్పాటు

అడవి బిడ్డల పోరుబాట

కాగజ్‌నగర్‌, జూలై 14 (ఆంధ్రజ్యోతి): కుమరంభీం ఆసిఫాబాద్‌ జిల్లాను టైగర్‌ రిజర్వుగా గుర్తిస్తూ మే 30న రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్‌ 49ని విడుదల చేసింది. ఈ జీవో ద్వారా కాగజ్‌నగర్‌, సిర్పూరు(టి) ఫారెస్టు డివిజన్‌ పరిధిలోని 78 అటవీ బ్లాకులు గుర్తించి, 1492.88 కిలోమీటర్ల విస్తీర్ణంగా ఉండేటట్టు ప్రకటించింది. ఈ ప్రకటన ద్వారా అటవీ గ్రామాల్లో ఆవాసం ఉంటున్న గిరిపుత్రుల కుటుంబాల్లో అలజడి రేగుతోంది. శతా బ్దాలుగా అడవిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న ఆది వాసీ గ్రామాల ప్రజలు తమ ఉనికే ముంపు ఏర్పడుతుందన్న ఆందోళనలతో ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పోరుబాట పట్టారు. ఛత్తీస్‌గఢ్‌ ఇంద్రావతి నుం చి తడోబా అంధారిని కనెక్టు చేస్తూ కడంబా రిజర్వు మీదుగా కవ్వాల్‌ టైగర్‌ రిజర్వు వరకు పులులు, అరు దైన పక్షు జాతుల సంచారం, రాకపోకలు పెరిగినట్టు అటవీ శాఖ ప్రభుత్వానికి నివేదించటంతో పులుల సంరక్షణ కోసం టైగర్‌ రిజర్వుగా గుర్తించింది. నిబంధనల ప్రకారం గ్రామసభలు నిర్వహించి అనుమతి పొందాలి. అది కాకుండా ఈ ప్రాంతం అంతా కూడా భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యుల్‌లో భాగంగా ఉం ది. అంటే ఇక్కడ ఏ కార్యక్రమం చేపట్టాలన్న ఆదివాసీ ప్రజల ఆమోదం తప్పనిసరి ఉంటుంది. ముఖ్యంగా ఆదివాసీలకు ప్రాతినిధ్యం వహిస్తున్న రాయ్‌ సెంటర్లు పెసా చట్టానికి లోబడి అభ్యంతరాలు పరిష్కరించి ఆమోదం పొందాల్సి ఉంటుది. ఇవేమీ లేకుండానే కాగితాలపైనే గ్రామసభలు నిర్వహించినట్టు తప్పుడు పద్ధతుల్లో గ్రామాలను ఖాళీ చేయించేందుకు కుట్ర పన్నుతున్నారని ఆదివాసీలు, సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్‌ హరీష్‌బాబుతో పాటు తదితరులు ఆరోపిస్తున్నారు. ముందుగా ప్రజల అభిప్రాయం తెలుసుకోకుండా జీవో 49ను ఎలా విడుదల చేస్తారని గిరిజనులు పోరుబాట పట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ జీవోను రద్దు చేసేంత తాము పోరాటం విరమించేది లేదని పేర్కొంటున్నారు.

జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్‌ హరీష్‌బాబు ఆధ్వర్యంలో కార్యకర్తలు జీవో ప్రతులను దహనం చేశారు. జిల్లాస్థాయిలో బీజేపీ ఆధ్వర్యంలో అన్ని మండలాల తహసీల్దార్లకు వినతి పత్రాలు కూడా అందజేశారు. అలాగే తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో గత నెలలో హైదరాబాద్‌లో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ జీవో రద్దుకు అంతా కలిసి పోరును మరింత తీవ్రతరం చేసేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నారు. బీఆర్‌ఎస్‌ రాష్ట్ర నాయకుడు డాక్టర్‌ ఆర్‌ఎస్‌ ప్రవీణ్‌ కుమార్‌ ఆధ్వర్యంలో నాయకులు గిరిజనులకు అండగా నిలిచి పూర్తి మద్దతు పలుకుతున్నారు. సిర్పూరు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కూడా గిరిజనుల పోరాటానికి పూర్తి మద్దతు పలికారు.

ఇది ప్రణాళిక..

కుమురం భీం జిల్లాను టైగర్‌ రిజర్వుగా ప్రకటించిన నేపథ్యంతో కాగజ్‌నగర్‌ పులుల బ్రీడింగ్‌ కేంద్రంగా ఉంది. మహారాష్ట్ర మీదుగా సిర్పూరు(టి), కడంబా అటవీ ప్రాంతాల్లో పులులు జన్మనిస్తున్నాయి. దీంతో ఈ ప్రాంతానికి ప్రాముఖ్యం వచ్చింది. క్రమేణా కాగజ్‌నగర్‌ ప్రాంతంలో పులుల సంఖ్య పెరుగుతుండటంతో అటవీ శాఖ అధికారులు వివిధ రకాల చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా టైగర్‌ రిజర్వు ప్రకటించిన తర్వాత ప్రధానంగా కవ్వాల్‌ టైగర్‌ రిజర్వు, మహారాష్ట్రలోని తడోబా టైగర్‌ రిజర్వు, ఛత్తీస్‌గఢ్‌లోని ఇంద్రావతి టైగర్‌ రిజర్వును కలిపేట్టు పులులకు కారిడార్‌ ఏర్పాటు చేయనున్నారు.

ఈ కార్యక్రమంతో పులుల సంచారం మరింత పెరిగే అవకాశాలున్నట్టు అధికారులు భావిస్తున్నారు. కాగా ఆసిఫాబాద్‌, సిర్పూరు నియోజకవర్గాల్లోని కాగజ్‌నగర్‌, రెబ్బెన, దహెగాం, కెరమెరి, వాంకిడి, ఆసిఫాబాద్‌, సిర్పూరు(టి), కౌటాల, బెజ్జూరు, తిర్యాణి మండలాలు టైగర్‌ రిజర్వ్‌ పరిధిలోకి వస్తున్నాయి. ఇందులో 78 రిజర్వు ఫారెస్టు బ్లాక్‌లను గుర్తించారు. ప్రధాన అభయారణ్యాలు గార్లపేట్‌, అడ, మాణిక్‌గఢ్‌, మాణిక్‌గఢ్‌ పశ్చిమ, దనోరా, గూడెం, బెజ్జూరు, కడంబా ఉన్నట్టు నిర్ధారించారు.

జీవో49ని ఉపసంహరించుకోవాలి..

డాక్టర్‌ పాల్వాయి హరీష్‌బాబు, సిర్పూరు ఎమ్మెల్యే



జీవో49ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి. నిబంధనలు పాటించకుండా అధికారులు నివేదికలు అందించారు. ఎమ్మెల్యేగా ఉన్న నాకే ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జీవోను రద్దు చేయాలి. ఇప్పటికే పోడు చేస్తున్న వారిని అటవీ శాఖ అధికారులు వేధిస్తున్నారు. అలాగే అటవీశాఖ అనుమతులు రాక చాలా అభి వృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి జీవో 49ని రద్దు చేయాలి.

జీవో అమలు చేస్తే ఊరుకునేది లేదు..

ఆర్‌ఎస్‌ ప్రవీణ్‌కుమార్‌, బీఆర్‌ఎస్‌ నాయకుడు



గిరిజనులకు న్యాయం జరగాలంటే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జీవో 49ని రద్దు చేయాలి. రాజ్యాంగం 5వ షెడ్యూల్‌లో ఉన్న ఈ ప్రాంతాన్ని కనీసం గిరిజనులకు సమాచారం లేకుండా, బహిరంగ సభలు, సమావేశాలు పెట్టకుండానే ప్రతిపాదనలు పంపించటం ఎంత వరకు సమంజసం. ఈ జీవో అమలు చేస్తే ఊరుకునేది లేదు. తక్షణమే ఉపసంహరించుకోవాలి.

కస్తూర్బా భవనం పైనుంచి దూకిన విద్యార్థిని

- తప్పిన ప్రాణాపాయం

నస్పూర్‌, జూలై 14 (ఆంధ్రజ్యోతి): నస్పూర్‌లోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థిని సోమవారం మధ్యాహ్నం భవనం పైనుంచి దూకడంతో గాయాలపాలైంది. గమనించిన పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది ఆమెను మంచిర్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తల్లిదండ్రులు మధ్యాహ్నమే ఆమెను పాఠశాలలో వదిలి వెళ్లారు. హాస్టల్‌లో ఉండడం ఇష్టం లేకనే ఈ సంఘటనకు పాల్పడినట్లు చెబుతున్నారు. భవనం పైనుంచి దూకడంతో ఆమె రెండు కాళ్లకు బలమైన గాయాలయ్యాయి. ప్రస్తుతం ఆసుపత్రిలో వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

- మరొకరికి తీవ్ర గాయాలు


సంతోష్‌ (ఫైల్‌)

నస్పూర్‌, జూలై 14 (ఆంధ్రజ్యోతి): నస్పూర్‌ పోలీస్‌స్టేషన్‌ పరిధిలోని ఆర్‌ కే-5 -బంగ్లాస్‌ ఏరియా మధ్య ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్ర గాయాలకు గురైయ్యాడు. నస్పూర్‌ ఎస్సై ఉపేందర్‌ రావు చెప్పిన వివరాల ప్రకారం... ఆర్‌కే-5 గనిలో విధులు నిర్వహించే తరగం సంతోష్‌(37), బడ్డి పడుగు మహేశ్వర్‌ రెడ్డి అలియాస్‌ మహేష్‌ ఇద్దరు సాయంత్రం కారులో బయటకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చే సమయంలో ప్రమాదానికి గురయ్యారు. బంగ్లాస్‌ సమీపంలోని రైల్వే అండర్‌బ్రిడ్జి వద్ద వారు ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. మహేష్‌ కారును అతివేగంగా నడపడం వలన ప్రమాదానికి కారణమైందని ఎస్సై తెలిపారు. కారులో తీవ్ర గాయాలకు గురైన వారిని అటు వైపు వెళుతున్న వారు గుర్తించి బయటకు తీశారు. చికిత్స కోసం తరలించే ప్రయత్నం చేస్తుండగా సంతోష్‌ మృతి చెందాడు. మహేష్‌ను రామకృష్ణాపూర్‌ ఏరియా ఆసుపత్రికి త రలించారు. ప్రస్తుతం మహేష్‌ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. సంతోష్‌ ఆర్‌కే-5 గనిలో పనిచేస్తున్నాడు. సంతోష్‌కు భార్య రవీణ, ఇద్దరు కుమారులు హన్సిత్‌, త్రిశాల్‌ ఉన్నారు. మృతుడు సంతోష్‌ భార్య రవీణ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉపేందర్‌ రావు తెలిపారు.

రోడ్డు మరమ్మతు చేయాలని నిరసన


సిర్పూరు(టి) నవేగాం రోడ్డుపై నిరసన చేస్తున్న బీఆర్‌ఎస్‌ నాయకులు

సిర్పూరు(టి), జూలై 14 (ఆంధ్రజ్యోతి): సిర్పూరు(టి) మండలం నవేగాం, హుడ్కిలి, జక్కాపూర్‌ తదితర గ్రామాలకు వెళ్లే ప్రధాన రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలుగా మారిందని వెంటనే మరమ్మతులు చేయాలని సోమవారం బీఆర్‌ఎస్‌ నాయకులు ప్రధాన రోడ్డుపై నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్‌ నాయకుడు అస్లం బీన్‌ అబ్దుల్లా మాట్లాడుతూ చిన్న పాటి వర్షానికే రోడ్లన్నీ బురదమయం అయినట్టు పేర్కొన్నారు. వాహనాలు పోవాలంటే పోలేని పరిస్థితి ఉన్నట్టు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ నాయకులు షేక్‌ చాంద్‌, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

ధర్మారం, జూలై 14 (ఆంధ్రజ్యోతి): చుట్టపు చూపుగా వచ్చిన ఓ వ్యక్తి విద్యుదాఘాతంతో మృతి చెందిన ఘటన ధర్మారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. పర్వతం పాపయ్య-మమత దంపతులు మండల కేంద్రంలో కొన్ని సంవత్సరాలుగా ఇనుప సామాను దుకాణం నడిపిస్తూ జీవిస్తున్నారు. మంచిర్యాల జిల్లా ఎన్టీఆర్‌ నగర్‌కు చెందిన మమత సోదరుడు పస్తం చంద్రయ్య(62) ఆదివారం పాపయ్య ఇంటికి వచ్చాడు. ఆదివారం రాత్రి పాపయ్య ఇంటి ఎదుట ఉన్న విద్యుత్‌ స్తంభం వైర్‌ తెగిపడింది. దానిని కరెంట్‌ వైర్‌గా భావించకుండా పక్కకు జరిపే క్రమంలో చంద్రయ్య విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడు పస్తం చంద్రయ్య కొడుకు నరేష్‌ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ప్రవీణ్‌ కుమార్‌ తెలిపారు.

మురుగు కాల్వను శుభ్రం చేసిన ఎన్‌ఆర్‌ఐ


మురుగు కాల్వను శుభ్రం చేస్తున్న ఎన్‌ఆర్‌ఐ

కాగజ్‌నగర్‌, జూలై 14 (ఆంధ్రజ్యోతి): ఎవరో వస్తారు..! ఏదో చేస్తారని ఎదురు చూడకుండా కాగజ్‌నగర్‌ సర్‌సిల్క్‌ కాలనీకి చెందిన ఎన్‌ఆర్‌ఐ తఖీ సోమవారం సర్‌సిల్క్‌ రెండో వార్డులోని మురుగు కాల్వలను శుభ్రం చేశారు. విదేశాల్లో ఐటీ సెక్టార్‌లో పనిచేస్తున్న తఖీ ఆరు నెలల క్రితం స్వస్థలానికి వచ్చారు. మురుగు కాల్వలో పిచ్చిమొక్కలు పెరిగి పోవటంతో మున్సిపల్‌ అధికారులకు పలుమార్లు సమాచారం అందించారు. రోజురోజుకు పిచ్చి మొక్కలు పెరుగుతుండటం, నీరు నిలిచి ఉండటంతో భరించలేని వాసన వస్తుండటంతో తానే స్వయంగా మురికి కాల్వను శుభ్రం చేసే పని చేపట్టారు. ఉదయం నుంచి నాలుగు గంటల పాటు కాల్వను శుభ్రం చేశారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి మురుగు కాల్వల్లో పారిశుధ్య పనులు త్వరగా చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

దాడికి పాల్పడ్డ ముగ్గురి అరెస్టు

రామకృష్ణాపూర్‌, జూలై 14 (ఆంధ్రజ్యోతి): పోలీసుస్టేషన్‌ పరిధిలోని కొత్తతిమ్మాపూర్‌కు చెందిన కొమ్ము సంతోష్‌పై దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన సంఘటనలో అదే గ్రామానికి చెందిన ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ రాజశేఖర్‌ తెలిపారు. సోమవారం సంఘటన వివరాలు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. కొమ్ము సంతోష్‌కు దుర్గం వెంకటేష్‌, దుర్గం రాజపోచం, దుర్గం శారదకు పాత కక్షలున్నాయి. ఈక్రమంలో గ్రామంలోని పోచమ్మగుడికి మొక్కులు చెల్లించేందుకు కుటుంబంతో వచ్చిన సంతోష్‌తో వారు గొడవపడ్డారు. అదే రోజు రాత్రి సదరు వ్యక్తులు సంతోష్‌కు ఫోన్‌ చేసి మాట్లాడుకుందామని ఇంటికి పిలిపించుకున్నారు. ఇంటికి వెళ్లిన సంతోష్‌పై పథకం ప్రకారమే కర్రతో దాడిచేసి గాయపరిచారు. బాధితుడు సంతోష్‌ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సోమవారం ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని మంచిర్యాల కోర్టులో హాజరు పరిచి రిమండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ రాజశేఖర్‌ తెలిపారు.


అరెస్టు చూపుతున్న పట్టణ ఎస్‌ఐ రాజశేఖర్‌



గనులపై లాకర్ల కొరతను తీర్చండి


సమావేశంలో మాట్లాడుతున్న శంకర్‌ రావు

శ్రీరాంపూర్‌, జూలై 14 (ఆంధ్రజ్యోతి) : ఎస్‌ఆర్‌పీ 1 గనిలో లాకర్ల కొరతను తీర్చాలని ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్‌రావు అన్నారు. సోమవారం ఎస్‌ఆర్‌పీ 1 గనిలో కార్మికుల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన గేట్‌ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. అలవెన్సులపై ఆదాయపు పన్ను తిరిగి చెల్లించాలని, నాణ్యమైన బూట్లు, పనిముట్లు అందించాలని కోరారు. సొంతింటి పథకం అమలుకు కృషి చేస్తున్నామని, త్వరలో సానుకూల స్పందన వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్‌ కార్మికుల సమస్యల పరిష్కారానికి కాంట్రాక్టర్లతో చర్చించి పరిష్కారం చూపుతామని తెలిపారు. కేంద్ర నాయకుడు గరిగెస్వామి, బ్రాంచ్‌, పిట్‌ కార్యదర్శులుపాల్గొన్నారు.

రివైజ్డ్‌ పెన్షన్‌ ఆర్డర్లు త్వరగా ఇవ్వాలి

శ్రీరాంపూర్‌, జూలై 14 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో పనిచేసి రిటైర్‌ అయిన ఉద్యోగులకు రివైజ్డ్‌ పెన్షన్‌ ఆర్డర్లు త్వరగా ఇవ్వాలని సింగరేణి రిటైర్డ్‌ ఎంప్లాయీస్‌ వెల్ఫేర్‌ అసోసియేషన్‌ ఉపప్రధాన కార్యదర్శి అళవందార్‌ వేణుమాధవ్‌ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన రామగుండం సీఎంపీఎఫ్‌ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎంపీఎఫ్‌ కార్యాలయంలో 80 మంది ఉద్యోగుల అవసరం ఉండగా కేవలం 24 మంది మాత్రమే పనిచేస్తున్నారన్నారు. దీనివల్ల విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్‌, వేజ్‌బోర్డు ఏరియర్స్‌, రివైజ్డ్‌ పెన్షన్‌ ఆర్డర్లు, వితంతు పెన్షన్లు చెల్లింపులో ఆలస్యం జరుగుతోందన్నారు. విద్యావంతులైన సింగరేణి ఉద్యోగులను తాత్కాలికంగా డిప్యూటేషన్‌పై సీఎంపీఎఫ్‌ కార్యాలయానికి పంపించి పనులు పూర్తిచేయాలని సింగరేణి సీఎండీ ఎన్‌ బలరాంను ఆయన కోరారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

శ్రీరాంపూర్‌, జూలై 14 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాద బాధితుల కుటుంబాలను ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్‌రావు ఆధ్వర్యంలో నాయకులు సోమవారం పరామర్శించారు. ఆర్‌కే 5 గనికి చెందిన ఉద్యోగులు టి సంతోష్‌, బి మహేష్‌రెడ్డి ఆదివారం రాత్రి పని నిమిత్తం కారులో వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో బంగ్లాస్‌ ఏరియాలోని రైల్వే అండర్‌ బ్రిడ్జి వద్ద వారు ప్రయాణిస్తున్న కారు బోల్తాపడింది. టి సంతోష్‌ అక్కడికక్కడే మృతిచెందగా, బి మహేష్‌రెడ్డి తీవ్రంగా గాయపడ్డాడు. వారి కుటుంబాలను శంకర్‌రావు, తదితరులు పరామర్శించారు. ఆయన వెంట నాయకులు గరిగె స్వామి, మల్లారెడ్డి, మహేందర్‌రెడ్డి, రామకృష్ణ, కొత్తూరి నంబయ్య, జగదీష్‌, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ అవార్డు గ్రహీతకు సన్మానం


సదయ్యను సన్మానిస్తున్న కార్మికులు, నాయకులు

కాసిపేట, జూలై 14 (ఆంధ్రజ్యోతి): సేవా రంగంలో విశిష్ట సేవలు అందించి జాతీయ పురస్కారం అందుకున్న కాసిపేట గని హెడ్‌ఓవర్‌మెన్‌ నెల్లి సదయ్యను కాసిపేట గని కార్మికులు, కార్మిక సంఘాల కార్మికులు సోమవారం ఘనంగా సన్మానించారు. కరోన కష్టకాలంలో ధైర్యంగా ముందుకు వెళ్లి ఎంతో మందికి నిత్యావసర సరుకులను అందించడంతో పాటు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో విద్యా, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈయన సేవలను గుర్తించి తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్టు జాతీయ అవార్డుకు ఎంపిక చేసింది. ఆదివారం వరంగల్‌లో జరిగిన కార్యక్రమంలో సదానందంకు జాతీయ పురస్కరాన్ని అందజేశారు. ఈ నేపథ్యంలో కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు సోమవారరం కాసిపేట గని ఆవరణలో సదయ్యను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీఐటీయు మందమర్రి బ్రాంచి అధ్యక్షులు ఎస్‌ వెంకటస్వామి, అల్లీ రాజేందర్‌, కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కేజీబీవీ ఉపాధ్యాయులకు బేసిక్‌ పే ఇవ్వాలి



టీఎస్‌ యూటీఎఫ్‌ సభ్యత్వం చేసుకుంటున్న ఉపాధ్యాయులు, పీఆర్టీయూటీఎస్‌ సభ్యత్వ నమోదు అందజేస్తున్న జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్‌

వాంకిడి, జూలై 14(ఆంధ్రజ్యోతి) : కేజీబీవీ, యూఆర్‌ఎస్‌ ఉపాధ్యాయులకు ప్రభుత్వం బేసిక్‌ పే ఇవ్వాలని టీఎస్‌ యూటీఎఫ్‌ జిల్లా అధ్యక్షురాలు వైద్య శాంతికుమారి డిమాండ్‌ చేశారు. టీఎస్‌ యూటీఎఫ్‌ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని కేజీబీవీ, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, వాంకిడి ఉన్నత పాఠశాలను సందర్శించి సభ్వత్య నమోదు క్యాక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా శాంతికుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు. కేజీబీవీ, యూఆర్‌ఎస్‌ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. ఉపాధ్యాయులకు బేసిక్‌ పే ఇవ్వాలని, ఆప్షనల్‌ సెలవులు, రెండో శనివారం సెలవు వర్తింపచేయాలని పేర్కొన్నారు. సాధారణ సెలవులు (సీఎల్స్‌) 20కి పెంచుతూ ఇచ్చిన జీవోను వెంటనే అమలు చేయాలని డిమాండ్‌ చేశారు. హెల్త్‌కార్డ్స్‌ వర్తింపచేసి నైట్‌ డ్యూటీ చేసిన తర్వాత రోజు ఉదయం నుంచే సెలవు ఇవ్వాలన్నారు. పనిభారం తగ్గించి పనికి సమాన వేతనంలో భాగంగా జీతాలు పెంచాలని కోరారు. అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్‌ చేశారు. కార్యక్రమంలో టీఎస్‌ యూటీఎఫ్‌ జిల్లా కార్యదర్శి దుర్గయ్య, మండల అధ్యక్షుడు బండే హరిష్‌, ప్రధానకార్యదర్శి సాయికుమార్‌, సంఘం నాయకుడు రాజలింగు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

పాత పెన్షన్‌ విధానం పునరుద్ధరించాలి

రెబ్బెన (ఆంధ్రజ్యోతి): పాత పెన్షన్‌ విధానాన్ని వెంటనే అమలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పీఆర్టీయూ టీఎస్‌ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్‌ కుమార్‌ తెలిపారు. సోమవారం రెబ్బెనలో పీఆర్టీయూ టీఎస్‌ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు సమస్యలను పరిష్కరించేందుకు పీఆర్టీయూ టీఎస్‌ ఎప్పుడు ముందు ఉంటుందన్నారు. సమావేశంలో పీఆర్టీయూ ఉపాధ్యక్షులు ప్రవీణ్‌, మండల అధ్యక్షులు బత్తుల సదానందం, మండల ప్రధాన కార్యదర్శి రేగేళ్ల వెంకటేశ్వర్లు, సభ్యులు పాల్గొన్నారు.

కల్వర్టుకు మరమ్మతు

బెజ్జూరు, జూలై 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సోమిని గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న లోలెవల్‌ కల్వర్టు వద్ద సోమవారం కోనేరు అభిమానులు మరమ్మతులు చేపట్టారు. కొన్ని సంవత్సరాల నుంచి కల్వర్టు వద్ద చెత్త, ఇసుక పేరుకు పోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామస్థులు ఈ సమస్యను మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు ఫోన్‌ ద్వారా సమాచారం అందించారు. దీంతో అయన వెంటనే స్పందించి ఎక్స్‌కావేటర్‌ పంపించి మరమ్మతులు చేపట్టారు. వారం రోజుల్లోగా అధికారులు, ప్రజాప్రతినిధులు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టాలని లేని పక్షంలో మండల కేంద్రంలో మహాధర్నా కార్యక్రమాన్ని చేపడతామని గ్రామస్థులు హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు అత్రం సాయన్న, శ్రీనివాస్‌, కోనేరు అభిమానులు పాల్గొన్నారు.


కల్వర్టుకు మరమ్మతులు చేపడుతున్న కోనేరు అభిమానులు

రేపు బహుళార్థక ప్రయోజన కేంద్రం ప్రారంభం


బహుళార్థక కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్‌ దీపక్‌తివారి

వాంకిడి, జూలై 14 (ఆంధ్రజ్యోతి): వాంకిడి మండలంలోని లింబుగూడ గ్రామంలో ఏర్పాటు చేసిన బహుళార్థక ప్రయోజన కేంద్రాన్ని కేంద్ర సహాయ మంత్రి హర్ష మల్హోత్ర బుధవారం ప్రారంభిస్తారని అదనపు కలెక్టర్‌ దీపక్‌ తివారి తెలిపారు. సోమవారం లింబుగూడ గ్రామంలోని బహుళప్రయోజన కేంద్రాన్ని సందర్శించి పారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి జన్‌మన్‌ పథకం కింద మంజూరైన బహుళార్థక ప్రయోజన కేంద్రాన్ని ప్రజల అవసరాలకు వినియో గించడం జరుగుతుందన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబం ధించి అన్ని ఏర్పాట్లు చురుకుగా జరుతున్నాయన్నారు. కేంద్ర సహా య మంత్రి పర్యటన సందర్భంగా అందుబాటులో ఉన్న సౌకర్యాలు, కార్యక్రమ నిర్వహణకు సంబంధించిన వివరాలను అధికారులతో సమీక్షించారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

ధరంపల్లి పాఠశాల భవన నిర్మాణానికి భూమి పూజ

- సబ్‌కలెక్టర్‌ ప్రత్యేక చొరవతో స్థలం గుర్తింపు

చింతలమానేపల్లి, జూలై 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని డబ్బా గ్రామపంచాయతీ ధరంపల్లిలో పాఠశాల భవన నిర్మాణానికి కాగజ్‌నగర్‌ సబ్‌కలెక్టర్‌ శ్రద్ధాశుక్లా సోమవారం భూమి పూజల చేశారు. ధరంపల్లి గ్రామం గతంలో అర్కగూడ (బాబాసాగర్‌) ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా ముంపునకు గురికాగా ప్రజలను సురక్షిత ప్రదేశానికి తరలించారు. అక్కడే వారు ఉండేలా స్థలాలు, ఇళ్లు మంజూరు చేయగా పాఠశాల మాత్రం అద్దె భవనంలో కొనసాగుతోంది. ఇక్కడ సుమారుగా 25మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. గతంలో పాఠశాల భవన నిర్మాణానికి రూ.15 లక్షలు మంజూరు కాగా స్థలం కేటాయింపులో జాప్యం జరిగింది. పాఠశాల భవన నిర్మాణం చేపట్టాలని గతేడాది గ్రామస్థులు రోడ్డుపై బైఠాయించి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కాగజ్‌నగర్‌ సబ్‌కలెక్టర్‌ శ్రద్ధాశుక్లా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని స్థల కేటాయింపు చేయడంతో పాటు పాఠశాల భవన నిర్మాణానికి స్థానిక అధికారులతో కలిసి సోమవారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్‌ మడావి దౌలత్‌, ఎంఈఓ జయరాజు, తదితరులు పాల్గొన్నారు.


స్థలం గుర్తింపు కోసం అధికారులతో కలిసి చర్చిస్తున్న కాగజ్‌నగర్‌ సబ్‌ కలెక్టర్‌ శ్రద్ధా శుక్ల

నాణ్యమైన భోజనం అందించాలి

బెల్లంపల్లి, జూలై14 (ఆంధ్రజ్యోతి): గురుకులంలో, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మెరుగైన విద్యను బోధిస్తూ నాణ్యమైన భోజనం అందించాలని జూనియర్ సివిల్ జడ్జి ముకేశ్ అన్నారు. సోమవారం తెలంగాణ సోషల్ వెల్ఫేర్ పాఠశాల, కళాశాలలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వంటగదిలోకి వెళ్లి పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థులను నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నారా లేదా పాఠాలు సరిగ్గా బోధిస్తున్నారా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్‌కు పాఠశాల ఆవరణలో తీసుకోవాల్సిన పరిశుభ్రత విషయాలపై పలు సూచనలు చేశారు. అనంతరం భారత్ గ్యాస్ గోదాంను తనిఖీ చేసి ప్రమాద నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని పరిశీలించారు. ప్రమాదాల నివారణకు ఉపయోగించే పరికరాలను పరిశీలించి పలు సూచనలు చేశారు.

ఆదివాసి గిరిజనుల బైండోవర్

- అధికారుల తీరును నిరసిస్తూ ధర్నా.
- నచ్చజెప్పి పంపించిన తహసీల్దార్

దండేపల్లి జూలై 14 (ఆంధ్రజ్యోతి): పోడు వ్యవసాయం కోసం పోరుబాట చేస్తున్న ఆదివాసీలను సోమవారం రాత్రి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేయడానికి అటవీ శాఖ అధికారులు ప్రయత్నించారు. అధికారుల తీరును నిరసిస్తూ కార్యాలయం ఎదుట ఆదివాసీలు ఆందోళన చేపట్టారు. లింగాపూర్ అటవీ బీట్ పరిధిలోని కొత్త మామిడిపల్లి పంచాయతీ పరిధిలో ఆదివాసి మహిళలు కొంత కాలంగా పోడు వ్యవసాయం కోసం యత్నించారు. దీంతో అటవీ, రెవెన్యూ, పోలీసు అధికారులు గిరిజన మహిళలకు నచ్చజెప్పినా వినలేదు. ఇటీవల కొంత మంది గిరిజనులపై కేసులు నమోదు చేశారు. సోమవారం రాత్రి అటవీ శాఖ అధికారులు గిరిజనులను బలవంతంగా జీపులో ఎక్కించుకుని తహసీల్దార్ కార్యాలయానికి తీసుకవచ్చారు. తమను రాత్రి సమయంలో బైండోవర్ చేయడం ఏమిటని కార్యాలయం ముందే ఆందోళనకు దిగారు. తహసీల్దార్ రోహిత్ దేశ్‌పాండే జోక్యం చేసుకుని వారికి నచ్చ జెప్పి మంగళవారం మీ ఊరికి తానే వస్తానన్ని చెప్పడంతో గిరిజన మహిళలు ఆందోళన విరమించారు. దీంతో అటవీ శాఖ అధికారులు గిరిజన మహిళలను వారి వాహనంలో తిరిగి పంపించారు.

విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

కన్నెపల్లి, జూలై 14 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని జన్కాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి మాధవరపు సంతోష్‌రావు పాఠశాలకు అందించిన 72 సైకిళ్లను సోమవారం కలెక్టర్ కుమార్ దీపక్ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తాను చదివిన పాఠశాలలోని విద్యార్థులకు ఉపయోగపడాలని విద్యార్థులకు సైకిళ్లను అందించడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో యాదయ్య, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాధవరపు నర్సింగరావు, ఎంఈవో రాము, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుక్కలు, పందులను తరలించండి..

బెల్లంపల్లి, జూలై14 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో కుక్కల పందుల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం మున్సిపల్ కమి షనర్‌కు ఎంసీపీఐయూ నాయకులు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి వార్డులో కుక్కలు, పందులు స్వైర విహారం చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నాయన్నారు. రహదారులపై ఉంటున్న పశువులను గోసాలకు తర లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయు జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేశ్ పాల్గొన్నారు.

ఎల్లంపల్లి బాధితులను మోసం చేసిన కాంగ్రెస్, బీఆర్ఎస్

హాజీపూర్, జూలై14 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు ఎల్లంపల్లి నిర్వాసితులకు అన్యాయం చేశాయని బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘునాథ్‌రావు అన్నారు. సోమవారం ఎల్లంపల్లి ప్రాజెక్టు ముంపు బాధితులకు పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ రఘునాథరావు ఆధ్వర్యంలో ముంపు బాధితులతో కలిసి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముకేశ్‌గౌడ్, క్రిష్ణమూర్తి పాల్గొన్నారు.

కేంద్రం విధానాలతో పెరుగుతున్న నిరుద్యోగులు

మందమర్రిటౌన్, జూలై 14 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో నిరుద్యోగం పెరిగిపోతుందని, పెట్టుబడిదారులకే ప్రధాని మోదీ పెద్దపీట వేస్తున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ తెలిపారు. సోమవారం మందమర్రిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం సంపన్నుల కోసమే పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చాలన్నారు. సమావేశంలో సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

జన్నారం, జూలై14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ధర్మారం గ్రామంలో పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన వైభవపేతంగా నిర్వహించారు. భీమన్న దేవునిగుట్ట సమీపంలో గ్రామ మాజీ సర్పంచ్ ఆలయాన్ని నిర్మించి విగ్రహాలను అందించారు. మూడు రోజులపాటు వైవిధ్యభరితంగా హోమాలు చేయడంతో పాటు ప్రముఖ పూజారి కట్ట నర్సింహాశాస్త్రి స్వామిజీ బృందం ఆధ్వర్యంలో ప్రతిష్ఠా కార్యక్రమాన్ని నిర్వహించారు. బోనాలు సమర్పించాచారు. గ్రామస్తులు నర్సయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

జన్నారం,జూలై14(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం ఐదు దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ రాజమనోహర్ రెడ్డి తెలిపారు. ప్రజావాణిలో వచ్చే దరఖాస్తు ప్రతి సమస్యను త్వరిగతిన పరిష్కరిస్తున్నామని అన్నారు. అన్ని శాఖల సమన్వయంతో పూర్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఎండిపోతున్న వరి నారుమడి

వరుణుడి అలక..

కదలని అరక

- వర్షాభావంతో వెనుకబడ్డ సాగు పనులు
- జిల్లాలో సగటున 44 శాతం లోటు వర్షపాతం
- వెలవెల బోతున్న జలాశయాలు
- ప్రారంభం కాని వరినాట్లు ఆందోళనలో అన్నదాతలు

నెన్నెల, జూలై 14 (ఆంధ్రజ్యోతి) : వానాకాలం ప్రారంభమై నెలన్నర దాటినా జిల్లాలో ఇంతవరకు ఆశించిన స్థాయి వర్షాలు కురువలేదు. మబ్బులు కమ్ముకొని ఊరించి ఊసురుమంటున్నాయి. అడపాదడపా పడిన చినుకులతో నేలకూడా తడవడం లేదు. వరద నీరు చేరక చెరువులు, కుంటలు వెలవెల పోతున్నాయి. సాగునీరు రాక అదనుదాటుతోందని రైతులు ఆందోళన చెందుతున్నారు. సీజన్ ప్రారంభంలోనే కాలం కలిసిరాక పోవడంతో రైతన్నలు కలవరపడుతున్నారు. జిల్లాలో జూన్‌లో సాధారణం కంటే తక్కువ వర్షాలు కురిశాయి. జులైలో ఇప్పటి వరకు అదే పరిస్థితి ఉంది.

జిల్లా సాధారణ వర్షపాతం 291.4 శాతం కాగా 163 శాతం వర్షపాతం మాత్రమే నమోదైంది. ఇది సాధారణం కంటే -44 శాతం తక్కువ అని అధికారులు పేర్కొన్నారు. నస్పూరు, చెన్నూరు మండలాల్లో అత్యల్పంగా వానలు కురిశాయి. 15 మండలాల్లో లోటు వర్షపాతం నమోదైంది. ఒక భీమిని మండలంలో మాత్రమే సాదారణ వర్షపాతం కురిసింది. వర్షాభావంతో పంట సీజన్ నెలన్నర వెనుకబడింది. ఫలితంగా వరి సాగు పై రైతుల్లో సందిగ్ధత నెలకొంది. ఇప్పటికి జోరుగా వరినాట్లు సాగాల్సి ఉండగా.. చాలా చోట్ల వేసిన విత్తనాలు మొలకెత్తలేదు. మొలకలు వచ్చినా ఎండిపోయే పరిస్థితి ఉంది. జిల్లాలో 1.60 లక్షల ఎకరాల్లో వరి సాగు లక్ష్యం కాగా ఎక్కడ కూడా నాట్లు వేసేవారు కానరావడం లేదు. ఫలితంగా వందల ఎకరాల ఆయ కట్టు పొలాలు బీళ్లుగా దర్శనం ఇస్తున్నాయి.

15 మండలాల్లో లోటు..
2 మండలాల్లో తీవ్ర లోటు..

జిల్లాలోని నస్పూరు మండలంలో -60 శాతం, చెన్నూరు మండలంలో-65 శాతంతో తీవ్ర లోటు వర్ష పాతం నమోదైంది. జన్నారం, దండెపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్, కాసిపేట, తాండూరు, కన్నెపల్లి, వేమనపల్లి, నెన్నెల, బెల్లంపల్లి, మందమర్రి, మంచిర్యాల, జైపూర్, భీమారం, కోటపల్లి మండలాల్లో లోటు వర్షపాతం నమోదైంది. ఒకే ఒక్క భీమిని మండలంలో మాత్రమే సాదారణ వర్షపాతం నమోదైనట్లు వాతావరణశాఖ గణాంకాలు చెబుతున్నాయి.

జలాశయాలు వెలవెల

వేసవి ఎండలకు ఎండిన చెరువుల్లో ఇంతవరకు నీరు చేర లేదు. ప్రాజెక్టుల్లో సైతం ఆశించిన స్థాయి నీటి నిల్వలు రాలేదు. దీంతో భూగర్భజలాలు సైతం అడుగంటి పోతున్నాయి. భారీ వర్షాలు కురిసి వరదలు పారితే తప్ప కుంటలు, చెరువులు, ప్రాజెక్టులకు నీరు చేరదు. ఈ సీజన్‌లో ఒక్క భారి వర్షం కూడా కురవక పోవడంతో జలాశయాలు వెలవెలబోతున్నాయి. ప్రతి సీజన్‌లో ఈ సమయానికి చెరువులు నిండి మత్తళ్లు దూకేవి. కాని ప్రస్తుతం పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. జలాశయాలు నిండి కాలువలు పారడం దేవుడెరుగు, నారుమడులను రక్షించుకునేందుకు రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు.

జిల్లాలో వర్షపాతం

మండలం	కురువాల్సింది	కురిసింది	లోటు శాతం
జన్నారం	311.5	217.4	-30
దండెపల్లి	269.8	207.1	-23
లక్షెట్టిపేట	270.2	143.9	-47
హాజీపూర్	297.5	164	-45
కాసిపేట	277.9	169.8	-39
తాండుర్	283.6	177.4	-52.0
భీమిని	307.7	259	-16 (సాధారణం)
కన్నెపల్లి	307.9	194.2	-37
వేమనపల్లి	289.1	139.9	-52
నెన్నెల	316.3	153.3	-52
బెల్లంపల్లి	285.4	169.5	-41
మందమర్రి	276.8	166.9	-40
మంచిర్యాల	290.8	146.7	-50
నస్పూర్	291.4	117.5	-60 (అత్యల్పం)
జైపూర్	294.1	140.9	-52
భీమారం	280.8	119	-58
చెన్నూరు	300	104.5	-65 (అత్యల్పం)
కోటపల్లి	293.4	142.9	-51
జిల్లా సగటు	163	291.4	-44

వరి సాగు ప్రశ్నార్థకం

జిల్లాలో లోటు వర్షపాతం వల్లా వరి సాగు ప్రశ్నార్థకంగా మారింది. జిల్లాలో ఈ సారి 1.60 లక్షల ఎకరాల్లో వరి సాగవుతుందని అధికారులు అంచనాలు రూపొందించారు. ఇప్పటికి 40 శాతం వరి నాట్లు పూర్తి కావాల్సి ఉండగా ఇంకా మొదలేకాలేదు. బోరు బావులు ఉండి నీటి సౌకర్యం ఉన్నవారు మాత్ర మే నాట్లకు సిద్ధపడుతుండగా, ఆయకట్టు రైతులు వర్షం కోసం ఎదురు చూస్తున్నారు. ప్రాజెక్టులు, చెరు వుల్లో నీరు రాలేదు. జలాశయాల్లో సమృద్ధిగా నీరుంటే కాల్వల ద్వారా నీరు అందడమే కాకుండా భూగర్భ జల మట్టం పెరిగి వేలాది ఎకరాలకు సాగు నీరందేది. కానీ ప్రస్తుతం భిన్నమైన పరిస్థితులు నెలకొనడంతో వరి సాగుపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి.

చినుకులతో పత్తికి జీవం..

ఎండా కాలంలో భారీ వర్షాలు కురియడంతో అలాగే కురుస్తాయనే నమ్మకంతో చాలా మంది రైతు లు పొడి దుక్కుల్లోనే పత్తి విత్తనాలు వేసుకున్నారు. మొదట మోస్తరు వర్షం కురిసి 15 రోజుల వరకు మరో వర్షం రాక పోవడంతో ఆ విత్తనాలు మట్టిలోనే వట్టిపోయాయి. చాలా చేలల్లో మొలకలు పలుచగా మొలవడంతో మరోసారి విత్తనాలు వేసుకోవాల్సి వచ్చింది. పత్తి పంట ప్రస్తుతం 30 నుంచి 45 రోజుల వయసులో ఉంది. అపుడప్పుడు చినుకులు కురుస్తుండటంతో పత్తి మొలకలు ఎండిపోకుండా ఉంటున్నాయి. భారీ వర్షాలు లేక భూమిలో పూర్తి స్థాయి తేమ లేదు. వారం, పది రోజులు వర్షం రాకపోతే పత్తి పంట సైతం ఎండిపోయే అవకాశం ఉందని రైతులంటున్నారు.

సంక్షిప్త సమాచారం

బెల్లంపల్లి: మాదిగ హక్కుల కోసం ఐక్యంగా ముందుకు వెళ్లాలని మాదిగ హక్కుల దండోర రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపెల్లి రాజం అన్నారు. సోమవారం పట్టణంలో మాదిగ హక్కుల దండోర గోడ ప్రతులను విడుదల చేసి మాట్లాడారు. రాష్ట్ర నాయకులు శేఖర్, సీనియర్ నాయకులు రాములు, కనకరాజు, సతీష్, మహేశ్, నరేశ్‌లు పాల్గొన్నారు.

●పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఆశాజ్యోతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వంద మందికి పుస్తకాలతో పాటు బ్యాగులను అందజేశారు. నిర్వాహకులు నందగోపాల్, ప్రధానోపాధ్యాయులు రఘుబాబు, పాల్గొన్నారు.

హాజీపూర్: గుడిపేట బెటాలియన్ సమీపంలోని కాలనీలోకి జింక రావడం తో బెటాలియం పోలీసులు అటవీ అధికారులు జింకను అరణ్యంలోకి తిరిగి వెళ్లగొట్టారు. ఎఫ్ఎస్‌వో హతహుల్లా, బీట్ ఆఫీసర్ రాజేందర్ పాల్గొన్నారు.

తాండూర్ : అచ్చలాపూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సోమవారం బాసర ట్రిపుల్‌ఐటీలో సీట్లు సాధించిన విద్యార్థులు పుప్పాల పూజిత, సముద్రాల జశ్వంత్‌లను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. 2024-25 పదవ తరగతి ఫలితాల్లో ప్రథమ స్థానం సాధించిన పుప్పాల పూజితకు ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రూ. 10 వేల నగదు బహుమతి అందించారు. ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి పాల్గొన్నారు.

●తాండూర్‌లోని విద్యా భారతి ఉన్నత పాఠశాలలో సోమవారం భారత పెట్రోలియం సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛతపై విద్యార్థులకు వ్యాసర చన పోటీలను నిర్వహించారు. అనంతరం బహుమతులు అందజేశారు. సేల్స్ మేనేజర్ ప్రశాంత్, కరెస్పాండెంట్ సురభి శరత్‌కుమార్, ప్రిన్సిపల్ సరోజరాణి పాల్గొన్నారు.

భీమారం : భీమారంలోని మాంతమ్మగుడి సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో సుంకరపల్లి గ్రామానికి చెందిన కోట మహేందర్‌కు గాయాలైనట్లు ఎస్ఐ శ్వేత తెలిపారు. మహేందర్ సీసీసీ నస్పూర్‌కు తన బైక్ పై వెళ్లి తిరిగి రాత్రి వస్తుండగా మాంతమ్మ గుడి వద్దకు రాగా కారు వచ్చి ఢీకొనడంతో గాయాలపాలయ్యాడని తెలిపారు. మహేందర్ బావ రాజు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సృజనాత్మకతను పెంపొందించాలి

డీఈవో యాదయ్య

నస్పూర్, జూలై 14 (ఆంధ్రజ్యోతి) : మారుతున్న అవసరాలను దృష్టిలో పెట్టుకుని విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించాల్సినవరం ఎంతైనా ఉన్నదని జిల్లా విద్యాధికారి యాదయ్య అన్నారు. నస్పూర్ పట్టణంలోని తీగల్ పహాడ్ జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం పీఎం శ్రీ పాఠశాల భౌతిక, జీవ, గణిత స్కూల్ అసిస్టెంట్స్ ఉపాధ్యాయులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా పాఠశాల అవరణలో మొక్కలను నాటారు. అంతే కాకుండా పాఠశాలలో ఈ విద్యా సంవత్సరంలో వందవ అడ్మిషన్‌ను తీసుకుకోవడానికి వచ్చిన విద్యార్థికి డీఈవో యాదయ్య సమక్షంలో అడ్మిషన్ పొందాడు.

అనంతరం డీఈవో మాట్లాడుతూ నూతన సైన్స్ పరికరాలను విద్యార్థులు వినియోగించుకునే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమాల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వామన్‌రావు, సెక్టోరియల్ అధికారులు సత్యనారాయణ మూర్తి, విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పాఠశాల ఆవరణలో మొక్కను నాటుతున్న డీఈవో యాదయ్య

ఇండస్ట్రియల్ హబ్‌తో ఉద్యోగావకాశాలు..

(5వ పేజీ తరువాయి)

ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిన భూములను హక్కుదారులు కేవలం సాగు మాత్రమే చేయాల్సి ఉంది. క్రయ, విక్రయాలు జరిపేందుకు వీలులేదు. ప్రత్యేక పరిస్థి తుల్లో విక్రయాలు చేయాలనుకుంటే అసైన్‌మెంట్ చట్టం ప్రకారం అర్హతగల వారు మాత్రమే సాగు కోసం కొనుగోలు చేసే వెసులుబాటు ఉంది. అయితే సదరు భూముల్లో అనేక మంది లబ్ధిదారులు ఇప్పటికీ సాగు చేస్తుండగా, కొంత మొత్తం మాత్రం ఇతరుల చేతుల్లోకి వెళ్లిందనే ప్రచారం జరుగుతోంది.

పరిహారం చెల్లింపులు ఇలా...

ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటు చేయబోయే భూముల లబ్ధిదారులకు పరిహారం చెల్లింపుల పట్ల కొంత వ్యతిరేకత ఏర్పడినప్పటికీ తరువాత సమస్య సద్దుమణగడంతో ఐటీ పార్కుకు గ్రీన్ సిగ్నల్ లభించింది. ప్రభుత్వపరంగా అసైన్ మెంట్ చట్టం ప్రకారం పట్టాలు పొంది ఉన్నందున ప్రస్తుత బహిరంగ మార్కెట్ ప్రకారం పరిహారం చెల్లించాలని లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు. ఇదే విషయమై ఎమ్మెల్యే లబ్దిదారులతో గతంలో సమావేశం ఏర్పాటు చేసి ఎకరాకు రూ. 10 లక్షలు పరిహాం చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో ససేమిరా అన్నారు. ప్రస్తుతం భూముల ధర మార్కెట్ విలువ ప్రకారం ఎకరాకు రూ. 6.5 లక్షలు ఉంది. ప్రభుత్వం భూ సేకరణ జరుపుతున్నందున దానికి మూడు రెట్లు చెల్లించాలనే నిబంధన ఉంది. ఆ ప్రకారం ఎకరా ఒక్కంటికి రూ. 21 లక్షలు అవుతుందని, ఆ మేరకు చెల్లించాలని డిమాండ్ చేశారు. అయితే సదరు భూముల్లో చాలా మంది లబ్ధిదారులు సాగు చేయక పోవడంతో డిమాండ్ చేసినా ఫలితం ఉండదనే భావనతో స్థలాలు అప్పగించారు. దీంతో ఐటీ పార్కు ఏర్పాటుకు మార్గం సుగమం కాగా, ఇండస్ట్రియల్ హబ్‌పై ఆధారపడి ప్రత్యక్షంగా, పరోక్షంగానూ దాదాపు రెండు వేల మందికి ఉపాధి లభించనుంది.



భీమిని సొసైటీ వద్ద రైతులతో మాట్లాడుతున్న ఏడీఏ సురేఖ

యూరియా కోసం రైతుల ఆందోళన

భీమిని, జూలై 14 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో సొసైటీ వద్ద యూరియా కోసం రైతులు పడి కాపులు కాస్తున్నారు. డిమాండ్‌కు తగ్గట్టుగా ఎరువులు సరఫరా లేకపోవడంతో బస్తాల కోసం పోటీ పడుతున్నారు. సోమవారం ఉదయం యూరియా బస్తాల కోసం సీఈఓ సంగర్సు రాజేశ్వర్ రావుతో రైతులు వాగ్వాదం చేశారు. దీంతో సీఈఓ పోలీసులకు సమాచారం అందించారు. దరఖాస్తులకు అనుగునంగా సొసైటీలో యూరియా లేకపోవడంతో రైతులు వాగ్వాదం చేస్తూ ఫోన్ ద్వారా కలెక్టరుకు సమాచారం అందించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు భీమిని ఏడీఏ సురేఖ సొసైటీకి చేరుకొని రైతులకు నచ్చచెప్పారు. మండలంలో ప్రైవేటు డీలర్లు, ఆగ్రోస్ కేంద్రాల వద్ద బోర్డులు లేవని అధిక ధరలకు అమ్ముతున్నారని రైతులు ఏడీఏకు ఫిర్యాదు చేశారు. యూరియా బస్తాకు రూ.350 విక్రయిస్తున్నారని ఏడీఏకు రైతులు చెప్పడంతో ఆమె మాట్లాడుతూ యూరియా బస్తా ధర రూ. 266.50 కే అమ్మాలని లేని ఎడల డీలర్ల పై చర్యలు తీసుకుంటామన్నారు.

వైభవంగా సంకటహర చతుర్థి పూజలు

నస్పూర్, జూలై 14 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలోని లక్ష్మి గణపతి దేవాలయంలో సంకటహర చతుర్థిని పురష్కరించుకుని సోమవారం గణపతికి 108 కిలోల చక్కెరతో ఘనంగా అభిషేకం చేశారు. ఆలయ ప్రధా నార్చకులు గంగరపు వంశీ కృష్ణశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పల్లకి సేవా నిర్వహించారు. చంద్రోదయం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు రఘుపతి రావు తెలిపారు.

ఉద్యోగికి పదవీ విరమణ సహజం

దండేపల్లి జూలై 14 (ఆంధ్రజ్యోతి): ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజమని జిల్లా సహకార సంఘం కార్యదర్శుల యూనియన్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు కావేటి రాజన్న, మధుకర్ అన్నారు. నెల్కివెంకటాపూర్ పీఏసీఎస్ కార్యదర్శి సింగతి కిషన్ గత నెల 30న ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా సోమవారం దండేపల్లి పీఏసీఎస్ కార్యాలయంలో ఆ సంఘం నాయకులు పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఒడ్డెరలను క్వారీకి అనుమతించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఒడ్డెరులు

జన్నారం, జూలై14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పొన్కల్ గ్రామంలో గల బొక్కలగుట్ట క్వారీలో ఒడ్డెరులను బండ తొలిచేందుకు క్వారీలోకి అనుమతించాలని కోరుతూ మండలాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ రాజమనోహర్ రెడ్డికి సోమవారం వినతిపత్రం అందజేశారు. మండల అభివృద్ధి కమిటీ కన్వీనర్ కొండయ్య, కో-కన్వీనర్ చంద్రయ్య మాట్లాడుతూ ఒడ్డెరులు తరతరాలుగా క్వారీని నమ్ముకొని జీవనం సాగిస్తున్నారని ఇప్పుడు అధికారులు అనుమతించకపోవడం వల్ల సుమారు 200 కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. స్పందించిన తహసీల్దార్ క్వారీకి అనుమతులు 2017 సంవత్సరం వరకే ఉన్నాయని తదుపరి ఉత్తర్వులుపై అధికారుల నుంచి వస్తే అనుమతులు ఇస్తామన్నారు. మండల నాయకులు లక్ష్మీనారాయణ, అశోక్, రాజన్న, శ్రీనివాస్, పోతు విజయ, రమేశ్‌బాబు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిర మహిళా శక్తి సంబరాలు

నెన్నెల, జులై 14 (ఆంధ్రజ్యోతి) : మైలారంలో ఇందిర మహిళా శక్తి సంబరాలను సోమవారం ఘణంగా జరుపుకున్నారు. అధికారులు, ఆఫీస్ బేరర్లు కేక్ కట్ చేసి సంబరాలను ప్రారంబించారు. మహిళలు తమ విజయ గాథలను వివరించారు. ఆదర్శంగా నిలిచిన గ్రూపు సభ్యులను ఘణంగా సన్మానించారు. లోగోను ప్రదర్శించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. వడ్డీ లేని రుణాలు, ప్రమాద బీమా, ఆర్టీసీ బస్సులు, పెట్రోలు బంకులు, సోలార్ ప్లాంట్లు, మహిళా శక్తి క్యాంటీన్లు, చిన్న తరహా పరిశ్రమలతో సంఘాలు లబ్ధి పొందుతున్న తీరును వివరించారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం విజయలక్ష్మి సీసీ శ్రీనివాస్, గ్రామైక్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.



మైలారంలో సంబరాల్లో పాల్గొన్న మహిళలు

యువకుల సహకారంతో గుడుంబా పట్టివేత

వేమనపల్లి, జూలై 14 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ముల్కలపేట గ్రామంలో సోమవారం తెల్లవారుజామున గ్రామానికి రవాణా అవుతున్న గుడుంబాను అక్కడి యువకుల సహకారంతో పట్టుకున్నట్లు నీల్వాయి ఎస్ఐ శ్యామ్ పటేల్ తెలిపారు. లంబాడితండా గ్రామానికి చెందిన ధరావత్‌చందు బైక్‌పై 43 లీటర్ల గుడుంబా ప్యాకెట్లు తీసుకుని ముల్కలపేట గ్రామంలోని బాపు అనే వ్యక్తికి అందజేయగా యువకులను గమనించి గుడుంబాతో బాపు పరారయ్యాడు. యువకులు చందును పట్టుకుని పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చి చందు వద్ద ఉన్న మూడు లీటర్ల గుడుంబా, బైక్‌ను స్వాధీనం చేసుకుని చందు, బాపులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. యువకులను ఎస్ఐ సన్మానించారు.

క్షయ వ్యాధి నివారణపై అవగాహన

మందమర్రిరూరల్, జూలై 14 (ఆంధ్రజ్యోతి) : పొన్నారం గ్రామంలో సోమవారం క్షయ వ్యాధి నివారణపై ప్రభుత్వ వైద్యుడు రమేష్ ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ రెండు వారాలకు పైగా దగ్గు ఉంటే వ్యాధి లక్షణాలను గుర్తించవచ్చన్నారు. చికిత్స పూర్తయ్యేంత వరకు ప్రతి నెల వెయ్యి రూపాయలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ నెల 16న గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఉంటుందని, ప్రజలు హాజరు కావాలని కోరారు. కార్యదర్శి హరీష్, స్పెషల్ ఆఫీసర్ సునీత పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

కన్నెపల్లి, జూలై 14 (అంధ్రజ్యోతి) : ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌వెంకటస్వామి అన్నారు. సోమవారం మండలంలోని చర్లపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటాలన్నారు. మాధవరపు నర్సింగరావు, రామాంజనేయ ఉన్నారు.

మండల కేంద్రంలో కనీస సౌకర్యాలు కల్పించాలి

కాసిపేట, జూలై14 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి మారుమూల ప్రాంతాల నుంచి ప్రజలు వివిధ సమస్యలతో కార్యాలయాలకు వస్తుంటారు. ఈ క్రమంలో మండల కేంద్రంలో కనీస సౌకర్యాల కల్పించాలని కోరుతూ ప్రజా సంఘాల నాయకులు కొమ్ముల బాపు, రాజన్న ఎంపీడీవో సత్యనారాయణ సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. మూత్రశాలలు మరుగు దొడ్లు లేకపోవడంతో పాటు తాగునీరు, రెస్టుహాల్‌లేక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి కనీస వసతులు ఏర్పాటు చేయాలని కోరారు.

వైద్యుడికి సన్మానం

మందమర్రిరూరల్, జూలై 14 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పొన్నారం గ్రామానికి నూతనంగా వచ్చిన వైద్యుడు శరత్‌ను సోమవారం గ్రామస్తులు , సిబ్బంది ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ నాయకులు సంతోష్‌కుమార్, పెంచాల రాజలింగు, రాములు, భూషణం, రవి, మధు, స్పె షల్ ఆఫీసర్ సునీత, ఏఈవో తిరుపతి, సూపర్ వైజర్ విజయ, పాల్గొన్నారు.

మల్లన్నపై దాడి అమానూషం

మంచిర్యాలక్రైం,జూలై14(ఆంధ్రజ్యోతి): బీసీ ముద్దుబిడ్డ తీన్మార్ మల్లన్నపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నీలకంఠేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కవిత పరోక్షంగా ప్రత్యక్షంగా జాగృతి అనుచరులు చేసిన దాడికి పురిగొల్పిన కవితపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కుమరం భీం జిల్లా వార్తలు


స్పీడ్ బ్రేకర్లు నిర్మించాలి

కాగజ్‌నగర్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ పట్టణంలోని పలు కూడళ్లు, రద్దీ ప్రాంతాలతో పాటు మండలానికి అనుసంధానంగా ప్రధాన రోడ్లపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ రాజేందర్‌కు బీజేపీ నాయకులు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కోశాధికారి అరుణ్ కుమార్ లోయా మాట్లాడుతూ పట్టణంలో అత్యవసరంగా నిర్మించాల్సి ఉందని, ఈ విషయంలో వెంటనే తగినచర్యలు చేపట్టాలని కోరారు.

త్వరలోనే బీటీ రోడ్డు నిర్మిస్తాం

-సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు


గుంతలు పడిన రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ హరీష్‌బాబు

కాగజ్‌నగర్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): భట్టుపల్లి శివారు నుంచి అందవెల్లి వరకు త్వరలోనే బీటీ రోడ్డు నిర్మిస్తామని సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు తెలిపారు. సోమవారం భట్టుపల్లి గ్రామాన్ని ఆయన సందర్శించి గుంతలమయంగా ఉన్న రోడ్డు ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం గ్రామస్థులతో మాట్లాడారు. భట్టుపల్లి చౌరస్తా ప్రధాన రోడ్డు కోర్టులో కేసు ఉన్నట్లు, పరిహారం విషయం లెక్క తేలినట్లు వివరించారు. వర్షాకాలం పూర్తి కాగానే బీటీ రోడ్డు పనులకు శ్రీకారం చుడుతామని తెలిపారు. ప్రస్తుతం తాత్కాలికంగా మరమ్మతు పనులు చేయిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈఈ కృష్ణ, ఏఈ మణిరాజ్, మాజీ ఎంపీటీసీ గణపతి, పిరిసింగుల తిరుపతి, మొండి, రామన్న, సత్యన్న, రమేష్, పోశయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

కాగజ్‌నగర్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబును సోమవారం నవోదయ విద్యాలయ ప్రతినిధులు ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కృష్ణ మాట్లాడుతూ నవోదయలో రాష్ట్ర స్థాయి ఆటల పోటీలు ఈ నెలలో నిర్వహిస్తున్నట్లు, ముఖ్య అతిథిగా రావాలని కోరారు. అనంతరం పలు సమస్యలపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రామయ్య, పదీప్, భారతి తదితరులు పాల్గొన్నారు.



చెరువులోకి చేప చేరేనా?

- వర్షాకాలం ప్రారంభమైనా మొదలు కాని టెండరు ప్రక్రియ
- ఉపాధిపై ప్రభావం పడుతుందని మత్స్యకారుల ఆందోళన
- జిల్లాలో 72 మత్స్యకార సంఘాలు

వాంకిడి, జూలై 14 (ఆంధ్రజ్యోతి): మత్స్యకారుల ఉపాధి అవకాశాలు మెరుగుపడేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉచిత చేపపిల్లల పంపిణీకి శ్రీకారం చుట్టింది. దీంతో కొన్నేళ్లుగా ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగిస్తూ వచ్చింది. కానీ ఈ ఏడాది ఉచిత చేప పిల్లల పంపిణీపై ఇప్పటివరకు ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో మత్స్యకారులు ఆందోళనకు గురవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగిస్తుందా? లేదా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లాలో మత్స్య కార్మిక సంఘాలు 72 ఉన్నాయి. ఇందులో 2,900 మంది సభ్యులు ఉన్నారు. జిల్లాలో చేపపిల్లలను పంపిణీ చేసేందుకు అనుకూలంగా 280 చెరువులు, ప్రాజెక్టులు ఉన్నాయి. ఏప్రిల్, మే నెలలోనే టెండర్లు పూర్తి చేసి వర్షాలు కురియగానే ఆగస్టు మొదటి వారంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించాల్సి ఉంది. ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో జిల్లా అధికారులు ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడింది.

● కనిపించని హడావుడి...

వానాకాలం సీజన్ ప్రారంభం కావడంతో చేప పిల్లల పంపిణీకి ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. కానీ ఈ ఏడాది ఎలాంటి హడావుడి కనిపించడంలేదు. దీనిపై ప్రభుత్వం ఎలాంటి ఆదేశాలు ఇవ్వకపోవడంతో అధికారులు ఆసక్తి చూపించడంలేదు. వేసవిలోనే టెండర్ ప్రక్రియను పూర్తి చేసి క్షేత్రస్థాయిలో చేపల సీడ్ చెరువులను పరిశీలించి ఆ తర్వాత అర్హులైన వారికి టెండర్లు ఇవ్వాల్సి ఉంది. ఇప్పటివరకు ఇలాంటి చర్యలేవి చేపట్టకపోవడంతో ఈ సారి చేప పిల్లల పంపిణీ ఉంటుందో? లేదో అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

● గతేడాది ఆలస్యంగా టెండర్లు..

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతేడాది ఈ పథకం కొనసాగింపు విషయంలో ఆలస్యంగా నిర్ణయం తీసుకుంది. జిల్లాలోని చెరువుల్లో, ప్రాజెక్టుల్లో 72.93 లక్షల చేపపిల్లల విడుదల చేసేందుకు లక్ష్యం నిర్దేశించారు. కానీ టెండర్ ప్రక్రియ ఆలస్యంగా జరగడంతో కేవలం 47.39 లక్షల చేప పిల్లలను మాత్రమే విడుదల చేశారు. గతేడాది సరఫరా చేసిన చేప పిల్లలకు సంబంధించిన బిల్లులు కూడా మంజూరు కాలేదని అధికారులు చెబుతున్నారు. చేప పిల్లల పంపిణీకి నిధుల కొరతతో పాటు వర్షాభావ పరిస్థితులు కూడా కొంత ఇబ్బందికరంగా మారాయి. ఈసారి ఉచిత చేపపిల్లల పంపిణీని చేపట్టకుంటే మత్స్య కార్మికుల ఉపాధిపై ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వం టెండర్లు పిలిచి లక్ష్యం మేరకు చేప పిల్లలు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని మత్స్య కార్మికులు కోరుతున్నారు.

● సమయం దాటితే....

చేప పిల్లలను సీజన్ ప్రారంభంలో చెరువుల్లో వదిలితే ఎనిమిది, తొమ్మిది నెలల్లో చేపలు పెరిగి ఆశించిన దిగుబడి లభిస్తుంది. కానీ అదును దాటాక చేప పిల్లలను పోసినా ఉపయోగం ఉండదు. ఆలస్యమైతే చేపలు ఎదగపోవడంతో పాటు దిగుబడి తగ్గుతుంది. సాధారణంగా జూలైలో 50, 60 రోజుల చేప పిల్లలను చెరువుల్లో వదులుతారు. ఫిబ్రవరి మార్చి నాటికి చేప ఎదుగుతుంది. దీంతో మత్స్యకారులకు ఉపాధి లభిస్తుంది. జూలై తరువాత పిల్లలను కొనుగోలు చేసి వదిలినా చేప ఎదిగే అవకాశం ఉండదు. మార్చి నాటికి చెరువుల్లో నీటిమట్టం కూడా తగ్గిపోతుందని, ఈ ఏడాది ఉచిత చేప పిల్లలు లేనట్టేనని మత్స్య కారులు ఆవేదన చెందుతున్నారు.

నగదు బదిలీ చేయాలి

- మారుతి, మత్స్యకార్మికుడు

ఉచితంగా చేప పిల్లలు పంపిణీకి బదులుగా సొసైటీలకు నగదు బదిలీ చేయాలి. దీంతో తామే నాణ్యమైన చేప పిల్లల్ని కొనుగోలు చేసి తెచ్చుకొని సరైన సమయంలో చెరువుల్లో, కుంటల్లో వదులు కుంటాము. ఈ ఏడాది నుంచి అయినా నగదు బదిలీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలి.

ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాలేదు

- జిల్లా మత్స్య శాఖ అధికారి

చేప పిల్లల పంపిణీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాలేదు. ఆదేశాలు వచ్చిన వెంటనే టెండర్ల ప్రక్రియను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటాము.

మైనార్టీ రెసిడెన్షియల్ హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించాలి

కాగజ్‌నగర్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): మైనార్టీ రెసిడెన్షియల్ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సోమవారం ఇత్తెహద్ ఫౌండేషన్ సభ్యులు సోమవారం సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లాకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఇత్తెహద్ ఫౌండేషన్ సభ్యులు ఇల్‌ముల్‌హక్, షేక్ ఫరీద్ మాట్లాడుతూ మైనార్టీ రెసిడెన్షియల్‌కు వెళ్లాలంటే రోడ్డు అంతా బురదమయంగా ఉన్నట్లు పేర్కొన్నారు. రోడ్డు మార్గం సక్రమంగా లేకపోవటంతో, పక్కనే డంప్ యార్డు ఉండటంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. సభ్యులు సద్దాం, ఆఫీజ్ తదితరులు ఉన్నారు.

యువకుడి ఆత్మహత్య

కాగజ్‌నగర్ టౌన్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్‌లోని న్యూకాలనీకి చెందిన పెరుక నిఖిల్ సాత్విక్ (30) అనే యువకుడు మానసిక ఒత్తిడితో ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు. బీటెక్ చదివిన నిఖిల్ ఇంట్లోనే నాలుగు సంవత్సరాలుగా ఖాళీగా ఉంటూ డిప్రెషన్‌కు లోనయ్యాడు. సోమవారం తెల్లవారుజామున ఇంట్లోని హాల్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అర్జీలు స్వీకరించి.. భరోసా కల్పించి..

- ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరించిన కలెక్టర్ వెంకటేష్ దోత్రే - సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆదేశం

ఆసిఫాబాద్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో లోకేశ్వర్‌రావులతో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతీ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కలెక్టరేట్‌లో గ్రీవెన్స్‌సెల్ ప్రారంభించడం జరిగిందని ఇతర రోజుల్లో గ్రీవెన్స్‌సెల్‌లో అర్జీలు సమర్పించవచ్చని తెలిపారు. నిర్ణీత గడువులోగా దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో అయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

● ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులు..

- జైనూరు మండలం జంగాం గ్రామానికి చెందిన కోవ దాదారావు తన తండ్రి కౌలుకు ఇచ్చిన భూమిని తిరిగి ఇవ్వమంటే బెదిరింపులకు గురిచేస్తున్నారని ఈ విషయమై చర్యలు తీసుకొవాలని అర్జీ సమర్పించారు.
- ఆసిఫాబాద్ పట్టణం రవిచంద్రకాలనీకి చెందిన లలిత, ఆసిఫాబాద్ మండలం గోవింద్‌పూర్ గ్రామానికి చెందిన వైరగాడే జాగ్రుబాయి తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.
- కాగజ్‌నగర్ మండలం నజ్రూల్‌నగర్‌కు చెందిన కవిత మండల్ తమ భూమి ఇతరులు అక్రమంగా కబ్జా చేసినందున తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.
- కెరమెరి మండలం కరంజివాడకు చెందిన కుమరం లక్ష్మీబాయి తనకు జారీ చేసిన ఆర్‌ఓఎఫ్‌ఆర్ పట్టాలో ఇతరుల ఆధార్ నంబరు నమోదు కావడంవల్ల ప్రభుత్వ రాయితీలు రావడంలేదని సవరించాలని కోరారు.
- బెజ్జూరు మండలం సోమిని గ్రామానికి చెందిన గిరిజనులు తమకు ప్రధాన మంత్రి అవాస్ యోజన కింద ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.
- బెజ్జూరు మండలం మర్తిడి గ్రామానికి చెందిన ఈశ్వరయ్య 30 ఏళ్ల క్రితం కొనుగొలు చేసిన భూమికి పట్టా మంజూరు చేసి పాస్‌పుస్తకం జారీ చేయాలని అర్జీ సమర్పించారు.
- ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో బీసీ బాలికల పోస్టుమెట్రిక్ వసతి గృహన్ని వెంటనే ప్రారంభించాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దినకర్ దరఖాస్తు సమర్పించారు.
- ఆసిఫాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల భూమి ఆక్రమణలకు గురి కాకుండా కాపాడాలని కళాశాలకు ప్రహరీ నిర్మించాలని, రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుతూ పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి అర్జీ సమర్పించారు.

వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎస్‌ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, టీఏజీఎస్‌ల ఆధ్వర్యంలో నాయకులు కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు.


ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

మాదక ద్రవ్యాల నియంత్రణలో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలి


మొక్కలు నాటుతున్న ఎస్పీ కాంతిలాల్ పాటిల్

కెరమెరి, జూలై 14 (ఆంధ్రజ్యోతి): మాదక ద్రవ్యాలు నియంత్రించడంలో పాఠశాల, కళాశాల విద్యార్థులు ముఖ్యపాత్ర పోషించాలని ఎస్పీ కాంతిలాల్ పాటిల్ సూచించారు. మాదక ద్రవ్యాల నియంత్రణలో భాగంగా పోలీసుశాఖ ఆధ్వర్యంలో సోమవారం కెరమెరి మండలంలోని మోడి ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మాదక ద్రవ్యాలు వ్యక్తిగత జీవితాన్ని కుటుంబాన్ని, భవిష్యత్‌ను నాశనం చేస్తాయన్నారు. విద్యార్థులు, యువత మాదకద్రవ్యాల వలలో చిక్కుకోకుండా జాగ్రత్త పడాలని సూచించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను ఎంచుకొని క్రమశిక్షణతో ముందుకు సాగాలన్నారు. పోలీసుశాఖ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వినియోగం వాటి ప్రభావంపై విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పిస్తున్నామన్నామని తెలిపారు. విద్యార్థినులు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, సైబర్‌క్రైం నేరాలకు గురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. డ్రగ్స్ గురించి ఎలాంటి విషయమైన విద్యార్థులకు తెలిస్తే వెంటనే 1908, 8712670551 నంబర్లకు ఫోన్ చేసి తెలపాలని కోరారు. అనంతరం విద్యార్థులతో మాదక ద్రవ్యాల నియంత్రణ గురించి ప్రతిజ్ఞ చేయించి పాఠశాల అవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సీఐ సత్యనారయణ, ఎస్సై మధుకర్, ఎంఈవో ప్రకాష్, మాజీ జడ్పీటీసీ లక్ష్మణ్, పాఠశాల హెచ్ఎం ప్రేందాస్, ఎస్సీఆర్పీ శ్యాంరావు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం జరిగేలా చూడాలి


అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతున్న ఎస్పీ

ఆసిఫాబాద్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని పోలీసు అధికారులను ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్‌సెల్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఫోన్‌లో ఆదేశించారు.

'స్థానిక' ఎన్నికల్లో పకడ్బందీగా విధులు నిర్వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే, విద్యార్థులను సన్మానిస్తున్న కలెక్టర్, అదనపు కలెక్టర్

ఆసిఫాబాద్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికారులు మార్గదర్శకాల ప్రకారం పకడ్బందీగా విధులు నిర్వహించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే సూచించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి ఎంపీడీవోలు, ఎంపీవోలతో స్థానిక సంస్థల ఎన్నికల మార్గదర్శకాలు, నిబంధనలపై సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి తప్పులకు తావులేకుండా విధులు నిర్వహించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఓటరు జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు, పోలింగ్ నిర్వహణకు అధికారుల సిబ్బంది నియామకానికి జాబితా రూపొందించాలని ఆదేశించారు. వర్షాకాలంలో గ్రామాల్లో పారిశుధ్యంపై సమీక్షలు నిర్వహించి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. వనమహోత్సవం కార్యక్రమంలో జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో డీపీవో భిక్షపతిగౌడ్, డీఆర్‌డీవో దత్తరావు, జడ్పీ సీఈవో లక్ష్మీ నారాయణ ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

● క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలి

విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో మండలంలోని బాబాపూర్ మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలకు చెందిన విద్యార్థులు హిమబిందు, బిక్కుబాయి ఇటీవల ఎవరెస్ట్ శిఖరం బేస్ పాయింట్‌కు చేరుకొని జాతీయ జెండాను ఆవిష్కరించగా వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు తమకు ఆసక్తి ఉన్న రంగాల్లో రాణించేందుకు పట్టుదలతో కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, డీడబ్ల్యూవో భాస్కర్, డీఆర్‌డీవో దత్తరావు, డీపీవో భిక్షపతిగౌడ్, పాఠశాల ప్రిన్సిపాల్ సుకన్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్కావెంజర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

జైనూర్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): స్థానికి కేజీబీవీ పోచంలొద్ది కేజీబీవీ విద్యాలయంలో ఒక స్కావెంజర్ పోస్టు ఖాళీగా ఉందని అర్హులైన మహిళ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి మధుకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్కావెంజర్ పోస్టు కోసం అభ్యర్థి స్థానిక మండలానికి చెందిన వారై ఉండాలని సూచించారు. ఆదేవిధంగా ఏడో తరగతి పాస్ మార్క్స్ మెమో, నివాస, ఆధార్ కార్డు ధ్రువపత్రాలు జత చేసి ఈ నెల 19లోగా స్థానిక విద్యావనరుల కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

సన్మానం

రెబ్బెన, జూలై 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నారాయణపూర్‌కు చెందిన కొండగుర్ల కమలాకర్ ఇటీవల డాక్టరేట్ పొందిన నేపథ్యంలో సోమవారం పంచాయతీ కార్యదర్శి శాంతయ్య, మాజీ వార్డు సభ్యులు పల్లె శ్రీనివాస్, గజ్జల సృజన శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

జిల్లాలో నేడు, రేపు
కేంద్ర సహాయమంత్రి హర్ష మల్హోత్రా పర్యటన

ఆసిఫాబాద్‌రూరల్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో మంగళ, బుధవారాల్లో కేంద్ర రోడ్డు, రవాణా, రహదారులు, కార్పొరేట్ వ్యవహారాలశాఖ సహాయమంత్రి హర్ష మల్హోత్రా పర్యటించనున్నట్లు ఆర్డీవో లోకేశ్వర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం సాయంత్రం 4:10 గంటలకు జిల్లా కేంద్రంలోని జిల్లా శాఖ గ్రంథాలయాన్ని సందర్శించి పాఠకులతో మాట్లాడతరన్నారు. 4:25 గంటలకు ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి నమూన ఇందిరమ్మ ఇంటిని పరిశీలిస్తారని, 4:45 గంటలకు మండలంలోని తుంపల్లి గ్రామంలోని జేజేఎం సైట్‌ను సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడతారన్నారు. 5:30 గంటలకు కలెక్టరేట్‌లో జిల్లా అధికారులు, తిర్యాణి మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారని తెలిపారు.

బుధవారం ఉదయం 9:30 గంటలకు తిర్యాణి మండలం సుంగాపూర్ ఆశ్రమ పాఠశాలను సందర్శించి ప్రధానమంత్రి జన్‌మన్ పనులను పరిశీలిస్తారన్నారు. 9:40 గంటలకు ప్రధానమంత్రి జన్‌మన్, జుగా తదితర కార్యక్రమాల లబ్ధిదారులతో మాట్లాడతారని వివరించారు. 11:00 గంటలకు ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జన్కాపూర్ ఆదర్శ అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి పిల్లలతో మాట్లాడి పిల్లల పుస్తకాలను అవిష్కరిస్తారని తెలిపారు. మధ్యాహ్నం 12:30 గంటలకు వాంకిడి మండల కేంద్రంలోని పీహెచ్‌సీని సందర్శించి, 1:05 గంటలకు లింబుగూడలోని ప్రధానమంత్రి జన్‌మన్ ఎంపీపీ భవనాన్ని సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడతారని వివరించారు. మధ్యాహ్నం 2:40 గంటలకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి రోగులతో మాట్లాతారని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలతో హాజరు కావాలని ఆర్డీవో సూచించారు.

జీవో నంబర్ 49 రద్దు చేయాలి

కెరమెరి, జూలై 14 (ఆంధ్రజ్యోతి): కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లాలో టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్ పేరుతో ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నంబర్ 49ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసి సంఘాల నాయకులు సోమవారం ఫారెస్టు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించిన అనంతరం ఎఫ్‌ఆర్‌వో మజారొద్దీన్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ జీవో నంబర్ 49 ద్వారా ఆదివాసీ గ్రామాలు కనుమరుగవుతాయని అడవిని నమ్ముకుని జీవిస్తున్న ఆదివాసీలకు తీవ్రఅన్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే జీవోను రద్దుచేయాలని లేని పక్షంలో అందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు కోవ విజయ్‌కుమార్, ఆదివాసి సంఘాల నాయకులు భరత్ భూషన్, రాజేశ్వర్, ప్రభాకర్, జంగు పాల్గొన్నారు.


ఎఫ్‌ఆర్‌వోకు వినతిపత్రం అందజేస్తున్న ఆదివాసీ సంఘాల నాయకులు

వాంకిడి: జీవో నంబరు 49ని వెంటనే రద్దు చేయాలని తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు కోవా విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయం ఎదుట తుడుం దెబ్బ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం తహసీల్దార్ కవిత, అటవీశాఖ సెక్షన్ అధికారికి వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో తుడుం దెబ్బ నాయకులు కీనక ప్రభాకర్, పెందుర్ మారుతి, కోట్నక రాంషా, కినక రాము, సోయం సంజీవ్, వుయికే రాము, మడావి భీంరావు, సీడాం పగ్గు వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఆదివాసీలు పాల్గొన్నారు.


సిర్పూర్(టి)తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

జైనూర్: ఆదివాసులను అడవీ నుంచి దూరం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అమలు చేయనున్న జీవో 49ను వెంటనే రద్దు చేయాలని ఆదివాసీ సంఘాల నాయకులు కుంర శాంరావ్, పేసా చట్టం మొబలైజర్ కుంర విష్ణు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి జుగునాక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సిర్పూరు(టి): రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో 49ను వెంటనే రద్దు చేయాలని సోమవారం తహసీల్దార్ మహ్మద్ రహీమోద్దీన్‌కు ఆదివాసీ సంఘాల నాయకులు గంట గోపాల్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుమురం భీం జిల్లా టైగర్ రిజర్వుగా చేసి జీవో 49 విడుదల చేయటం దారుణమన్నారు. అనేక గిరిజన గ్రామాలను అణ్యక్రాంతమవుతున్నట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.